

## ఆగస్టు 28 నుంచి దులీప్ ట్రోఫీ

ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీ షెడ్యూల్ విడుదలైంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ) గ్రౌండ్స్ వేదికగా ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 15 దాకా జరుగనుంది. ఒక సీజన్ విరామం తర్వాత మళ్లీ జోన్‌ల వారీగా జరుగబోయే ఈ టోర్నీలో ఆరు జట్లు (సౌత్, సెంట్రల్, వెస్ట్, ఈస్ట్, నార్త్, నార్త్ ఈస్ట్ జోన్) తలపడనున్నాయి. సౌత్, వెస్ట్ జోన్ జట్లు నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధించగా.. నార్త్ జోన్ X ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్ X నార్త్ ఈస్ట్ జోన్ మధ్య క్వార్టర్స్ జరుగుతాయి. సెప్టెంబర్ 4 నుంచి 7 దాకా సెమీస్ మ్యాచ్‌లు, 11న ఫైనల్‌ను నిర్వహించనున్నారు. ఇదిలాఉండగా ఈ ఏడాది ఇరానీ కప్‌నకు విదర్భ ఆతిథ్యమివ్వనుంది. రంజీ ట్రోఫీ చాంపియన్స్ కావడంతో విదర్భకు ఇరానీ కప్ ఆతిథ్యం దక్కింది.


నిజామాబాద్
బుధవారం
30.07.2025

సంపుటి : 15 సంచిక: 318
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్

# చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక


## అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్
# ప్రభుత్వంపై డెడ్‌లైన్



**చట్టం నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా అధికార యంత్రాంగంతో జరిగిన తొలి సమీక్షా సమావేశంలోనే అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించారు. మూడు నెలల్లోగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకపోతే ప్రజల తరపున ఉద్యమం చేపడతామని, అవసరమైతే నిరాహార దీక్షకు దిగుతానని ఆయన హెచ్చరించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి సీతక్క సమక్షంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో, మంత్రికి ధన్‌పాల్ శాలువాతో సత్కరించి, పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సwమీక్షలో ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో గత 11 ఏళ్లుగా ఒక్క ఇల్లు కూడా పేదలకు లబ్ధి చేకూర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతలోనే అర్బన్ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు పూర్తి చేయాలని, స్థలం లేని పేదలకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు శిథిలావస్థకు చేరి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని ధన్‌పాల్ విమర్శించారు. గత సంవత్సరం హౌసింగ్ మినిస్టర్ ఇదే కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించి దసరా నాటికి ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతి లేదని అన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వం చొరవ తీసుకొని 3,500 ఇందిరమ్మ ఇళ్లను భర్తీ చేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మరమ్మతులు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, లేదంటే ప్రజల తరపున ఉద్యమం చేపడతామని, అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్షకు పూనుకుంటామని ఆయన అల్టిమేటం జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమవుతోందని ధన్‌పాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజుకు 2 వేల మంది వస్తున్నా ఆసుపత్రిలో లిఫ్టులు పనిచేయడం లేదని, స్కానింగ్ యంత్రాలు సరిగా పనిచేయడం లేదని, వైద్యుల కొరత ఉందని తెలిపారు. వివిధ సమస్యలతో కూడిన సివిల్ ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. మదర్ అండ్ చైల్డ్ విభాగం ప్రారంభానికి నోచుకున్నా వైద్యసేవలకు నోచుకోవడం లేదని, వెంటనే సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బి ఆర్‌ఎస్ పార్టీ సినిమా ముగిసింది



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. దోమకొండ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరా శక్తి మహిళా సంబురాల్లో మంత్రి పాల్గొన్నారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ పాలనలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న 20042014 వరకు రేషన్ కార్డులు పంపిణీ చేసిందని వివరించారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రేషన్ కార్డులు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. రేషన్ కార్డుల ద్వారా ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు మహిళల పేరు మీద ఇస్తున్నామని మంత్రి వివరించారు. మహిళలు సంతోషంగా ఉంటేనే సమాజం, కుటుంబం బాగుంటుందన్నారు. అందుకే తమ ప్రభుత్వం ఏర్పడ్డ తొలినాళ్లలోనే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదింటి బిడ్డల కోసం రూ.500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ భారం పడకుండా రూ. 26వేల కోట్లు ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. రూ. కోటి స్త్రీనిధి అందిస్తున్నామని వివరించారు.

## ప్రజా సమస్యల పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యం
# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క





**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం తాండూర్ నియోజకవర్గంలో పలు సంక్షేమ అభివృద్ధి శంకుస్థాపనలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు భుయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందనెల్లి జిపిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సభలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ.... ప్రజా సమస్యలు, బాధలను అర్థం చేసుకొని ప్రజా పాలనను చేపట్టడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో చేపట్టని పనులన్నింటిని పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంకా భవిష్యత్తులో అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని అర్హులైన పేదవారికి కార్డులను అందిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల కుటుంబాలకు గాను 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 మంజూరు చేస్తూ, ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుడికి 5 లక్షల చొప్పున దంగదును జమ చేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి వైద్య సదుపాయి నిమిత్తం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయలను అందించడం జరుగుతుంది ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు వీలుగా 25 ఎకరాల్లో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి పాఠశాలలు భవిష్యత్తు తరాలకు ఎంతగానో దోదపడుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నిన్నేం తీసుకుందని ఆయన అన్నారు. జనాభాలో సగభాగమైన మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందని, ఒక సంవత్సరంలోనే 21 వేల కోట్ల రుణాలను అందించిన ఘనత ప్రజాపాలన ప్రభుత్వందని ఆయన తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా మహిళలకు ఆర్టీసీల్లో బస్సులను అద్దెకివ్వడం, సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మహిళలకు తోడ్పాటు అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల పక్షపాతిగా రైతుల బాధలను తెలుసుకున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలతో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. వసతి గృహాల్లో మెస్ చార్జీలను పెంచి నాణ్యమైన భోజనాన్ని అందించడంతో పాటు వసతి గృహాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. లో వోల్టేజ్ ని అధిగమించేందుకు గాను రాష్ట్రంలో అవసరానున్న ప్రాంతంలో విద్యుత్తు సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జనాభా ప్రాతిపదికన బహుజనుల రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వ తీర్మానాన్ని కేంద్రానికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఆమోదం తెలుపుతుందని ఆశిస్తున్నామని మంత్రి అన్నారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ....తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రజలందరిక అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. గత ముఖ్యమంత్రి పదేళ్ళలో ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేశారని, ఇప్పుడు దానికి నెలకు ఆరు వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. అప్పులకు వాయిదాలు, వడ్డీలు కడ్తూనే మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు కరంటు వాడుకునే పేదల కుటుంబాలకు ఉచిత కరంటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంపు, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు మంజూరు ఇలా పేదలకు మేలు జరిగే పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పంచాయితీ రాజ్ , ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు కాగా పనులు వేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా కోట్ పల్లి ప్రాజెక్టు అభివృద్ధి కోసం 90 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయనీ అని తెలిపారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సంక్షేమ కార్యక్రమాలు పొందేందుకు రేషన్ కార్డు ఎంతగానో దోదపడుతుందన్నారు. రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న రకం బియ్యం పొద్దు తారని, దీనివల్ల ఎంతమంది పేదలు లబ్ధి పొందుతారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అరుదైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 75 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు రుణమాఫీని చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వికారాబాద్ నుండి తాండూర్ వరకు 63 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలకు నాంది పలకడం జరిగిందని మంత్రి సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం కొత్త రేషన్ కార్డులు పంపిణీ ఆయన తెలిపారు.మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కొత్తగా 22,503 రేషన్ కార్డులు ఇస్తూ 71 వేల మందికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. తాండూర్ నియోజకవర్గం లో కొత్తగా 7,043 కార్డులు మంజూరు కాగా దీనితో 22,292 మంది కి లబ్ధి చేకూరుతుంది. ఇలా బషీరాబాద్ లో 706, పెద్దెముల్ లో 1939, తాండూరు మండలం మరియు మున్సిపల్ లో 3315,యాలాలలో 1083 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## జోరుగా కుళ్ళిన  దుర్వాసన తినుబండారాల విక్రయాలు

- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం విక్రయదారులు
- ఫుడ్ సేఫ్టీ అధికారుల నిఘా కరువు

**చట్టం న్యూస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పలు స్వీట్ హౌస్ తినుబండారాల దుకాణాలలో కూలిపోయిన పదార్థాలను విక్రయిస్తున్నారు. ఈ విధమైన విక్రయాల ద్వారా వినియోగదారుల ఆరోగ్యలతో చెలగాటం ఆడుతున్నారు. జహీరాబాద్ పట్టణంలో రాజస్థాన్ స్వీట్స్ హౌస్ ల పేరుతో పలు వివిధ దుకాణాలను గల్లీ ఒక్క రోజుకో దుకాణం ప్రారంబించడం జరుగుతుంది. కాని కోన్ని రోజులకే గిరాకీ లు లేక కస్టమర్ రాక చేసేంది ఏమి లేక దుణాదారులు పాడైన ఆలు సమోసాలు, మరియు ఆలు చిప్స్ , రింగ్స్, బఠానీలు, పకోడీ , దాల్మోడ్ ముఖ్యంగా స్వీట్స్ పదార్థాలు తదితర సీట్ హౌస్ లో తయారయ్యే కుళ్లిపోయిన మిర్చీ బజ్జీలతో స్వాహా స్టోరేజ్ చేసి మరి విక్రయిస్తున్నారు.అదేవిధంగా మరికొన్ని కాలం చేలిన వస్తువులు చేస్తుండగా దుకాణంలో కొనుగోలు చేసిన ఓ వ్యక్తి సమోసాలు దుర్వాసన వస్తున్నాయని పరిశీలించగా అవి పాడైపోయి ఉన్నాయి. వీటిని విక్రయించగా మిగి లిపోతుండడంతో ఫ్రిజ్ లో పెట్టి రోజుల తరబడి ఉంచడం వల్ల కుళ్ళిపోతున్నాయి. వీటిని తిరిగి అమ్ముతుండడం వల్ల వినియోగదారులు ఇబ్బందులు గురవుతున్నారు. అంతేకాకుండా మైదాతో చేసిన ఫ్రిజ్లో కుళ్ళిన ఆలు కుర్మా స్టోరేజ్, పాడైపోయిన మిర్చీల రీసైకిలింగ్ అమ్ముతూ ప్రజల జీవితాలతో చెలగాటం అడటంమేనని ప్రాంత ప్రజలు వాపోతున్నారు.తినుబండారలను స్టోరేజ్ చేయటం వల్ల రోజుల తరబడి నిల్వ ఉండి అవి బ్యాక్టీరియా సోకి ఆనారోగ్యానికి హాని కలిగించే పరిస్థితి ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. తక్షణమే సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..



## అభివృద్ధి పనులపై అలసత్వం తగదు
## జిల్లా అధికారులకు మంత్రి సీతక్క ఆదేశం



**చట్టం నిజామాబాద్ :** నాయకులు, ప్రభుత్వం, అధికారులు ఒక కుటుంబంలా కలిసికట్టుగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, అభివృద్ధి పనులపై ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించకూడదని నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క), అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, తాగు, సాగునీరు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయం, శిశు మహిళా సంక్షేమం, పరిశుభ్రత, పచ్చదనం (వన మహోత్సవం) సహా ఇతర అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో వారు మంగళవారం సమీక్ష నిర్వహించారు.

**మంత్రి సీతక్క కీలక ఆదేశాలు**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదని, నిర్ణీత కాలవ్యవధిలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిధులు మంజూరై ఆరు నెలలు గడుస్తున్నా పనులు సక్రమంగా జరగడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు అభివృద్ధి పనులపై మంజూరైన నిధులు, టెండర్ల వివరాలను తెలపాలని ఆదేశించారు. నిధుల వివరాలు, వాటి పురోగతిపై నివేదిక సమర్పించాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఏవైనా పెండింగ్ బిల్లులు ఉంటే త్వరగా పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై తీవ్ర చర్యలు ఉంటాయని, గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా త్రాగునీరు, గోదావరి జలాలు, అమృత్ 1, అమృత్ 2, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అంగన్‌వాడీ భవనాలను త్వరలో నిర్మిస్తామని, శిశు మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. డ్వాక్రా మహిళలు జీవిత బీమా చేసుకునే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇంద్రమ్మ ఇళ్లకు ఉచిత ఇసుకను సరఫరా చేయాలని, అది సరైన పద్ధతిలో, ఎలాంటి అవకతవకలు జరగకుండా, ఎవరికీ ఇబ్బంది రాకుండా రవాణా చేయాలని ఆదేశించారు. వ్యవసాయానికి విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచనలు**

అనంతరం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధులు సోకకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అంటువ్యాధులు సోకితే వెంటనే అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు సూచనలు, సలహాలు అందించాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు సోకకుండా, తాగునీటి కొరత ఏర్పడకుండా వాటర్ ట్యాంకులను శుద్ధి చేసి, డ్రైనేజీలను వెంట వెంటనే క్లీన్ చేస్తూ, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా వ్యాధులు ప్రబలకుండా హెల్త్ క్యాంపులు నిర్వహణపై దృష్టి సారించాలని ఆదేశించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇంద్రమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందేలా చూడాలని సూచించారు. ఇంద్రమ్మ ఇళ్లకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వెంటనే స్పందించి వాటిని పూర్తి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కవిత అల్టిమేటం: ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష




**చట్టం హైదరాబాద్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తున్న వారి అజెండా బీసీలకు రాజ్యాధికారం రావడమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లు సాధించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 2018 పంచాయతీరాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని కవిత గుర్తు చేశారు. అయితే తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని, మరి రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఒప్పందంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదని ఆమె ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేయాలని సూచించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే మంచి తీర్పు వచ్చిందని ఆమె ప్రస్తావించారు. మేము వెళ్లి ధర్నా చేస్తాము ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని పొన్నం ప్రభాకర్ అంటున్నారని, ఇది ఏమైనా సత్రం భోజనమా అని కవిత ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అఖిలపక్షాన్ని అఫీషియల్‌గా ఢిల్లీకి తీసుకువెళ్లాలని ఆమె డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఢిల్లీకి రావాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాయాలని సూచించారు. పొన్నం ప్రభాకర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోందని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని ఆమె సవాల్ విసిరారు. బీజేపీ బీసీ సీఎం, బీసీ పీఎం అని అంటున్నా, వారికి బీసీలపై చిత్తశుద్ధి లేదని, బీజేపీ తప్పించుకుంటోందని ఆమె అన్నారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా శూన్యమని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో తాను 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని కవిత ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి నిరాహారదీక్ష చేస్తామని, ఒకవేళ అనుమతి ఇవ్వకుంటే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహారదీక్షకు దిగుతామని ఆమె స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 గంటలు దీక్ష చేశానని, అప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని ఆమె గుర్తు చేసుకున్నారు.

# నాగుల పంచమికి ఉచిత గోవుపాల పంపిణీ, నిత్య గోసేవ కార్యక్రమాలు



**చట్టం ఇందూరు :** గోమాత సేవలో నిత్యం ముందుండే గోకుల్ గో సేవ సమితి ఇందూరు ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉచిత ఆవుపాలను పంపిణీ చేయనున్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా భక్తులు నాగదేవతలకు పాలు సమర్పించేందుకు వీలు కలుగుతుంది. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ గో సేవలో పాల్గొనాలనుకునే వారికి నిరంతరం అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు పెద్ద రామ్ మందిర్‌లోని గోశాలలో నిత్య గోసేవ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి అమావాస్య, రెండు ఏకాదశులు, పౌర్ణమి వంటి పర్వదినాల సందర్భంలో ఎంచుకున్న గోశాలల్లో ప్రత్యేక గోసేవ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గోమాత సేవలో పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరుకునే భక్తులు, ప్రజలు తమ కుటుంబ సభ్యులతో ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొని, తమ సహాయ సహకారాలు అందించాలని గోకుల్ గో సేవ సమితి ఇందూరు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో గోకుల్ గో సేవ సమితి అధ్యక్షులు తౌడుపునూరి రామ్మోహన్, కోశాధికారి అర్వపల్లి బాల శేఖర్, టీ దయాకర్, మాదాని శ్రీధర్, పాపిని సతీష్, నగేష్, రాజశేఖర్, అమర్ లు పాల్గొన్నారు.

# జగదాంబ మాత విగ్రహాన్ని బహుకరించిన మహేష్ గుప్తా



**చట్టం శివ్వంపేట :** దేవుళ్ళ దీవెనలతో భక్తి భావమే తనకు ప్రధాన సంకల్పం అని, అన్ని దేవుళ్లకు సమానంగా సేవ చేసే భాగ్యం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని ప్రముఖ సంఘ సేవకులు, మెదక్ జిల్లా శివ్వంపేట మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తా మీడియాతో మాట్లాడుతూ మంగళవారం నాడు అన్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో అత్యంత శక్తి పీఠంగా వెలిసిన శ్రీ భగలాముఖి అమ్మవారి దేవస్థానం పక్కనే నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబ మాత అమ్మవారి దేవాలయానికి అర్చకుల కోరిక మేరకు నేను ఇచ్చిన హామీ సందర్భంగా జగదాంబ మాత అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని ఆలయానికి బహుకరించినట్లు ఆయన తెలిపారు. జగదాంబ మాత ఆలయ నిర్మాణం దాదాపు పూర్తయిందని, త్వరలో విగ్రహ ప్రతిష్టకు అని ఏర్పాట్లు చేస్తున్నారని, తన వంతు పూర్తి సహకారం అందిస్తా నని మహేష్ గుప్తా అంటున్నారు. భక్తి భావం సంకల్పం గల పబ్బ మహేష్ గుప్తా సుమారు ఐదు లక్షల రూపాయలతో శ్రీ జగదాంబ మాత విగ్రహాన్ని తయారు చేయించి ఆలయానికి బహుకరించడం పట్ల పలువురు ప్రముఖులు, స్థానికులు, ఆయనను అభినందిస్తున్నారు. శక్తిపీఠం ఉపాసకులు వెంకటేశ్వర శర్మ తన సొంత నిధు లు 30 లక్షల రూపాయలతో జగదాంబ మాత ఆలయాన్ని నిర్మించడం జరిగింది. శృంగేరి జగద్గురు స్వామివారు నిర్ణయించిన రోజున శ్రీ జగదాంబ మాత విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు శ్రీ భగలాముఖి శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ అన్నారు.

# కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన మాజీ కౌన్సిలర్లు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌ను అఖిలపక్ష ఆధ్వర్యంలో మాజీ, తాజా కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు. వార్డుల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు కలగకుండా చూసేందుకు కమిషనర్ చొరవ చూపాలని కోరారు. అభివృద్ధి పనుల్లో అందరూ సంఘీభావం తెలుపుతామని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్, కాంగ్రెస్, టీఆర్ఎస్, ఎంఐఎం, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు నాయిమ్, సజ్జు, బాబా, వాసిం, బట్టు సునీల్, ఫయిమ్, రఫీ తదితరులు కమిషనర్‌ను కలిసారు. కమిషనర్ స్పందిస్తూ ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కౌన్సిలర్లు కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# బోధన్‌లో ఆగస్టు 1న కాశీ జగద్గురు శ్రీశ్రావణ మాస సంచార అనుష్ఠానం



**చట్టం, బోధన్ :** నిజామాబాద్ జిల్లా బోధన్ బసవేశ్వర కాలనీలోని శ్రీ సోమశేఖర రాజేంద్ర వడియార్ దేష్ముఖ్ మండపంలో ఆగస్టు 1న సనాతన వీరశైవధర్మ సంస్థనాచార్యులు జ్ఞాన సింహాసనాధీశ్వరులు శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ 1008 కాశీ జగద్గురు డా. చంద్రశేఖర శివాచార్య మహాస్వామీజీ చే శ్రావణ మాస సంచార అనుష్టాన కార్యక్రమం జరుగనుంది. జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు దేశాయ్ తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వీరశైవ జంగమ లింగాయత్ సమాజ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై స్వామివారి ఆశీర్వచనం, మహాప్రసాదం పొందాలన్నారు. కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు కూడా అతిధులుగా హాజరుకానున్నారు.

# ఆగస్టు 10న పద్మశాలి విద్యార్థి వసతి గృహ సంస్థ సర్వసభ్య సమావేశం



**చట్టం నిజామాబాద్ :** నిజామాబాద్‌లోని పద్మశాలి విద్యార్థి వసతి గృహ సంస్థ (పద్మశాలి హాస్టల్), వర్ని రోడ్, పులాంగ్, సర్వసభ్య సమావేశాన్ని ఆగస్టు 10, 2025 ఆదివారం ఉదయం 10:30 గంటలకు హాస్టల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సంస్థ అధ్యక్షుడు రచ్చ మురళి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. హాస్టల్ లెక్కలు మరియు ఎన్నికల గురించి వివిధ సోషల్ మీడియా (వాట్సాప్) పద్మశాలి గ్రూపులలో సభ్యుల నుంచి అభ్యర్థనలు వచ్చినందున, సర్వసభ్య సమావేశం రోజున హాస్టల్ సభ్యుల కోరిక మేరకు లెక్కల సమర్పణ ఉంటుందని తెలిపారు. అలాగే, ఎన్నికల ప్రకటన కూడా అదే రోజు జరుగుతుందని, సర్వసభ్యులు సూచించిన తేదీన ఎన్నికలు నిర్వహించడానికి నియమించిన ఎన్నికల అధికారికి ఓటరు జాబితాను అందజేసి, వారికి పూర్తి అధికారాలను ఇవ్వనున్నట్లు మురళి వెల్లడించారు. సభ్యులందరూ ఈ సమావేశానికి హాజరై, హాస్టల్ కార్యకలాపాల్లో పాలుపంచుకోవాలని రచ్చ మురళి కోరారు. మరింత సమాచారం కోసం ఆయనను 98480 33125 నంబర్‌కు సంప్రదించవచ్చు.

# నాగుల పంచమి సందర్భంగా పుట్టకు పాలు పోసిన మహిళలు



**చట్టం శంకరపట్నం :** శంకరపట్నం మండల కేంద్రంలోని మహిళలు శ్రావణమాసంలోని మంగళవారం మరియు నాగ పంచమి సందర్భంగా పుట్టకు పాలు పోసి, పువ్వులు, పండ్లు, నైవేద్యాలతో చల్లంగా కాపాడు అమ్మ అని నాగ దేవతను దర్శించుకున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

- **ఆయుర్వేద ఆసుపత్రి ఆవరణలో 1,116 మొక్కలు నాటిన లయన్స్**




**చట్టం, తూప్రాన్:** ప్రకృతితో మానవుని అనుబంధాన్ని పటిష్టపరచే ఒక ప్రత్యేకమైన పండుగ వన మహోత్సవం అని తూప్రాన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త అన్నారు. తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయుర్వేద ఆసుపత్రి ఆవరణలో 1,116 మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత లయన్స్ క్లబ్ తీసుకుంది. ఈ సందర్భంగా లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, ఆయుర్వేద ఆసుపత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ సచిన్ చంద్ర లు మాట్లాడుతూ వర్షా కాల ఆరంభం లో చెట్లు నాటే కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది అని తెలిపారు. "వన మహోత్సవం" వృక్ష (చెట్టు) మహోత్సవ (పండుగ) ల నుండి వచ్చిందని కాబట్టి మనమందరం భాధ్యతగా దీన్ని ప్రతి సంవత్సరం జూలై నెలలో ఓ యజ్ఞం లా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే సమయానికీ అనుగుణంగా ఉంటుంది కాబట్టి ఇట్టి సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెట్లు నాటడం వల్ల భవిష్యత్తులో కలిగే అనేక ప్రయోజనాలు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వద్ద తూప్రాన్ లయన్స్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ పెద్దఎత్తున వృక్షా సంపద పెంపొందించే. అనేక కార్యక్రమాలు నిర్వహిస్తా యన్నారు. పర్యావరణ పై ప్రతి ఒక్కరినీ చైతన్య పరుస్తూ మొక్కలు నాటి వృక్షావరణం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసేందుకు అనేక కార్యక్రమాలు, ప్రచారాలు, వ్యాస రచన, వాక్పృత్వ, ఉపన్యాస పోటీలు, ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులలో పర్యావరణం పట్ల బాధ్యతను కలిగించేందుకు ఈ కార్యక్రమం స్కూల్, కాలేజీలలో ప్రోత్సహిస్తున్నామన్నారు. వృక్షాలు పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచతాయని, వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయని, మట్టిని కాపాడుతాయని.వర్షాన్ని ఆకర్షించడంలో సహాయపడతాయనీ, జీవవైవిధ్యానికి నిలయంగా ఉంటాయన్నారు. అనంతరం లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ మాట్లాడుతూ వనమహోత్సవం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది ప్రకృతి సంరక్షణ పట్ల మన బాధ్యతను గుర్తు చేసే అవకాశంగా భావించాలి అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రతి సంవత్సరం కనీసం ఒక చెట్టు నాటి దానిని సంరక్షించాలన్న సంకల్పంతో ముందుకు సాగితే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ లయన్స్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కృష్ణా రెడ్డి, లయన్ మహమ్మద్ హమ్మద్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ నేతి సాగర్ గుప్త, లయన్ సుమంత్, ఆశాజ్యోతి డయగ్నాస్టిక్ ఎండి లయన్ పచ్చిమట్ల మల్లేష్ గౌడ్, లయన్ మచ్చ యాదగిరి, ఆయుర్వేదిక్ ఆసుపత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్ చంద్ర డాక్టర్ రాణి శర్మ, డాక్టర్ భవాని ప్రసాద్, డాక్టర్ పి.ప్రవీణ్, సిబ్బంది ఎం.వెంకటేశ్వర్ గౌడ్, కే.సౌజన్య, కే.శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ఎం.సురేష్. ఎస్. యాదయ్య, బి.వెంకటరమణ, ఎల్.సుష్మా, ఏ.కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చట్టం / పరకాల ;** పరకాల పట్టణంలో పలువురు లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి గురించి లబ్ధిదారులు, అధికారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా సైడ్ డ్రైనేజీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, పురపాలక కమిషనర్ సుష్మ, ఎంపీడీవో ఆంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి

**కేంద్ర మంత్రిని కలిసిన పైడి ఎల్లారెడ్డి ..**




**( చట్టం ప్రతినిధి కామారెడ్డి )** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి విజయ దంక మోగిస్తానని రాష్ట్ర బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అన్ని జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకునేలా కృషి చేస్తానని పైడి ఎల్లారెడ్డి ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డికి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిచేలా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించినట్లు ఆయన

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేత



**చట్టం గంగారం:** గంగారం మండలంలోని చింతగూడెం గ్రామ పంచాయతీలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి ఈసం రమ సురేష్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క సూచనల మేరకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు గత పది ఏండ్ల పరిపాలనలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన దాఖలు లేవు కాలయాపన చేసి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల నిరుపేద కుటుంబాలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది ఆనాడైనా ఈనాడైనా గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుంది.ఎలాంటి పైరవీలు లేకుండా అధికారుల ద్వారా లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**చట్టం, తూప్రాన్;** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నాగుల పంచమి సందర్భంగా గుడికి వెళ్లి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే కాలనీ వాసులంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఎల్లమ్మ గుడి నిర్మించిన ప్రజా సేవకులు దాతలు కళమ్మ మరియు వెంకటేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ స్వయంగా దైవభక్తితో ప్రజాసేవలో భాగంగా కాలనీలో ఒక గుడి నిర్మాణం ఉండాలనే ఉద్దేశంతో ఎల్లమ్మ గుడిని నిర్మించామని అయితే అట్టి గుడికి తమ శాయశక్తుల నిర్మాణ వ్యయం వెచ్చించామని అట్టి గుడి పరిసరాలు సరిగ్గా లేకపోవడంతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే దాతలు ముందుకు వచ్చి ఇట్టి గుడి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా స్థలాన్ని విస్తీకరించి అభివృద్ధి చేయడానికి తోడ్పాటు అందించాలని మీడియా ద్వారా కోరుతున్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ దేవి ఉత్సవాలు



**చట్టం, తూప్రాన్.;** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు తాత బాపనపల్లిలో రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు మంగళవారం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పణ కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు చంద కృష్ణ యాదవ్ మాజీ ఎంపీటీసీ ఎక్కల దేవ్ వెంకటేష్ యాదవ్ మల్లేష్ పోతరాజు కృష్ణ, శ్రీనివాస్ చారి , గుండ రాములు నల్ల బిక్షపతి, కర్రె బాలేష్ గ్రామస్తులు భక్తులు బలగంట్టిం అధినేత తాటి లచ్చన్న మాజీ వార్డు సభ్యులు టిఆర్ఎస్ నాయకులు,దుర్గం రమేష్, పంబల కృష్ణ, వేణు, మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనీ అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# గరుడ సేవలో శ్రీవారు



**చట్టంన్యూస్ బీర్కూర్ :** బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గరుడ వాహనంపై శ్రీవారిని మాడ వీధుల్లో ఊరేగించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు, నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాహనసేవలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగ పంచమి వేడుకలు



**చట్టం, బోధన్ :** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో మంగళవారం నాగ పంచమి పర్వదినం సందర్భంగా పలు నాగదేవత ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించి, నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా మహిళలు అధిక సంఖ్యలో పుట్టలో పాలు పోసి, మొక్కిన మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోగా, భక్తుల చమత్కారాలతో చుట్టూ ప్రాంగణం జీవంతంగా మారింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రద్దీని సమర్థంగా నియంత్రించి, అందరికీ సులభంగా దర్శనం కల్పించారు. పూజలు పూర్తయిన అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రశాంత వాతావరణంలో ఘనంగా కొనసాగిన ఈ వేడుకలు బోధన్ ప్రజల ఆధ్యాత్మికతకు మరోసారి నిదర్శనంగా నిలిచాయి.

# సాగు చేస్తున్న పొలాలను సందర్శించిన అధికారులు



**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ మండల పరిధిలోని మంగళవారం పలు చోట్ల పచ్చిరొట్ట ఎరువులైన జీలుగా జనుము సాగు చేసి భూమిలో కలియ దున్నడం ద్వారా భూమిలో సేంద్రీయ కార్బన్ పెరగడం కాక వాతావరణంలో గల నత్రజనిని ఈ మొక్కలు గ్రహించి నేలలో స్థిరీకరణ చేయడం ద్వారా నత్రజని సంబంధిత ఎరువులను తగ్గించడం కాకుండా రైతులకు ఆదాయ వనరులుగా చేకూరుస్తాయని జహీరాబాద్ మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. అదేవిధంగా జహీరాబాద్ మండలం పరిధిలో సాగుచేసిన జనుము జీలుగా పొలాలను సందర్శించి రైతులకు ఈ యొక్క పచ్చిరొట్ట ఎరువులను ప్రతి రెండు మూడు పంటల సాగు అనంతరం సాగు చేసి భూమిలో కలియ దున్నడం ద్వారా నేల గుల్ల మారడమే కాకుండా వాతావరణంలో గల నత్రజనిని గ్రహించి రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని వారు కోరారు.అదేవిధంగా వివిధ రకాల కలుపు మొక్కలను కూడా నివారించుటకు దోహదపడుతుందని అందుకు రైతులు తప్పనిసరిగా ఈ యొక్క పచ్చిరొట్ట ఎరువులైన జనుము జీలుగను విరివిగా సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్, వీరేందర్, రైతులు రామకృష్ణారెడ్డి ,ఫిరోజ్ రాములు ,బాబు తదితరులు ఉన్నారు..

# ఘనంగా తీజ్ పండుగ వేడుకను వైభవంగా నిర్వహిస్తాం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ ప్రాంతంలో గల విశాఖ కాలనీలో మంగళవారం రోజు జగదంబ యాడి, సేవాలాల్ మహరాజ్ మందిరము, సందర్శించిన బంజారా నాయకులు. ఈ సందర్భంగా బంజారా జిల్లా అధ్యక్షులు బాబు రామ్ నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ కే గంగాధర్ నాయక్, లు మాట్లాడుతూ జగదంబ యాడి, సేవాలాల్ మహరాజ్ ల ఆశీర్వాదంతో శీతల్ పండగ జరుపుకోవడం జరిగింది అన్నారు. త్వరలో తీజ్ పండుగ వేడుకను వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, తమకు సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాదావత్ బలరాం, జిల్లా జనరల్ సెక్రెటరీ ఆర్ విటాల్ రావ్, మోపాల్ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి రాథోడ్ విట్టల్, ఆర్మూర్ మండల అధ్యక్షులు గార్డెన్ రాజు, పీర్ సింగ్ నాయక్, గజానన్ లాల్ నాయక్, శ్రీనివాస్ నాయక్, మోహన్ నాయక్, పాల్గొన్నారు.

# సెల్ ఫోన్లు అప్పగింత



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో పోయినటువంటి మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి 4 బాధితులకు మొహమ్మద్ అబ్దుల్ నవీద్, పి. అరవింద్, రాజు, యోగేశ్వర్ చారి లకు మొబైల్ ఫోన్ లను అప్పగించబడినదనీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జహీరాబాద్‌లో శునకాల స్వైర విహారం ..!



**చట్టం న్యూస్ జహీరాబాద్:** మున్సిపాలిటీ పట్టణం మరియు విలీనమైన గ్రామాల ప్రజలు వీధి కుక్కల వల్ల తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని మంగళవారం మున్సిపల్ ప్రత్యేక అధికారి ఆర్డీఓ రామ్ రెడ్డి కి వారి కార్యాలయంలో కలిసి బి.ఆర్.ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నామ రవికిరణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్వైర్య విహారం చేస్తున్నాయని, అదేవిధంగా పట్టణంలోని పలు ప్రదేశాలలో వీధి కుక్కలు చిన్న పిల్లలపై దాడులు సైతం చేశాయని అన్నారు. వీధి కుక్కల వల్ల ద్విచక్ర వాహనదారులు రోడ్లపై కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తూ పలువురు ప్రమాదానికి గురి అయ్యారని, నిత్యావసర సరుకులు ఖరీదు చేసి ఇంటికి వెళుతున్న మహిళల చేతులలో ఉన్న కూడా సంచులను వీధి కుక్కలు వారిపై దాడి చేసి లాక్కొని వెళ్తున్నాయని, ఇన్ని సంఘటనలు జరుగుతున్నా కూడా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. కావున ప్రత్యేక అధికారి గారు తక్షణమే చర్యలు తీసుకుని వీధి కుక్కల భారీ నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు రాజా రమేష్ యాదవ్, నరేష్ రెడ్డి, సందీప్ రాజ్, జహీర్, అజయ్ స్వామి, అల్లాడి వరుణ్ ,తదితరులు పాల్గొన్నారు..

# బిచ్కుంద లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మికాంతారావు ఆదేశానుసారంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంలో భాగంగా మున్సిపల్ అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు మంగళవారం రోజు బిచ్కుంద మున్సిపల్ టౌన్ భద్రాలతాండ రేషన్ షాపుల యందు కొత్తరేషన్ కార్డులు లబ్ధిదారులకు బిచ్కుంద మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రవి పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నౌషా నాయక్ ఆధ్వర్యంలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాథోడ్ శంకర్, సిఐటియు సభ్యుడు సురేష్ గొండ, తుకారం , మైనార్టీ నాయకుడు ఖలీల్, బందు పటేల్, జలీల్, హనుమంతరావు , మున్సిపాలిటీ సిబ్బంది వీరారెడ్డి, వీరేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
బుధవారం
30.07.2025


# గృహలక్ష్మి లబ్ధిదారులకు మొండి చెయ్యి...?

- ఇంద్రమ్మ పథకంలో అవకాశం కల్పించండి
- ప్రజా ప్రతినిధులు-అధికారులను కోరుతున్న లబ్ధిదారులు



**చట్టం, ముధోల్ :** ఇల్లు లేని నిరుపేదలకు గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా సొంత ఇంటి కలను సహకారం చేయడానికి ప్రొసిడింగ్ కాపీలను అందించింది. ముధోల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో దాదాపు 3000 మంది లబ్ధిదారులకు 2023 సెప్టెంబర్ నెలలో ప్రొసీడింగ్ కాపీలను అందించింది. లబ్ధిదారులు తమ సొంతింటి కలను సహకారం కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 3 లక్షల రూపాయలను లబ్ధిదారులకు చెల్లిస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులు సైతం ఇంటి పనులను ప్రారంభించారు. లబ్ధిదారులకు బేస్మెంట్ స్లాబ్ వేసిన తర్వాత ఇల్లు మొత్తం పూర్తి అయితే మూడు విడతల్లో డబ్బులు చెల్లిస్తామన్నారు. అయితే అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గృహలక్ష్మి పథకానికి బదులుగా ఇంద్రమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. లబ్ధిదారులకు 5 లక్షల చొప్పున ఇవ్వడం జరుగుతుందని పేర్కొంది. ప్రజా పాలనలో భాగంగా లబ్ధిదారుల నుండి ప్రభుత్వం వివిధ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించింది. ఇంద్రమ్మ కోసం సైతం దరఖాస్తులు స్వీకరించారు. అయితే అప్పటికే గృహలక్ష్మి పథకం ద్వారా ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలను ప్రారంభించి వివిధ దశలకు చేరుకుంది. 2025 మార్చి నెలలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో గృహలక్ష్మి లబ్ధిదారుల వివరాలను సేకరించి పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశించింది. మండల అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది గృహలక్ష్మి లబ్ధిదారులకు సంబంధించి గృహాల వివరాలను వారి స్టేజీల ఆధారంగా నమోదు చేసుకుని మండల అధికారులకు అందించారు. మండల స్థాయి అధికారులు లబ్ధిదారుల వివరాలను జిల్లా అధికారులకు పంపారు. అయితే ఇంద్రమ్మ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్లో గృహలక్ష్మి లబ్ధిదారులు సైతం ఉన్నారు. ప్రభుత్వం సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేసింది. తమకు గతంలోనే ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లను మంజూరు చేసిందని అనంతరం అప్పులు చేసి ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించామని లబ్ధిదారులు పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## బదిలీపై వెళ్తున్న మేనేజర్ కు ఘన సన్మానం



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని సహకార బ్యాంకులో గత కొంతకాలంగా పనిచేస్తున్న కే. కాశీనాథరావు జిల్లా కేంద్రంలోని ప్రధాన కార్యాలయానికి బదిలీపై వెళ్తుండడంతో ధర్పల్లి బ్యాంకు సాహూ ఉద్యోగులు ఆయనను మంగళవారం జ్ఞాపకను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ధర్పల్లి సహకార బ్యాంకులో ఉత్తమమైన సేవలు అందించారని కొనియాడారు. ప్రధాన కార్యాలయంలో కూడా ఉత్తమ సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూతన మేనేజర్ అంతిరెడ్డి శ్యామ్, నవీన్ ,శ్రీనివాస్, రషీద్ వాజిద్ రాకేష్ రాజు లక్ష్మణ్ నరసయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులకు భారంగా మారుతున్న నిర్వహణ



**చట్టం, ముధోల్ :** గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు పూర్తి అయి దాదాపు 18 నెలలు పూర్తి కావస్తున్న నిధులు లేక పనులు ముందుకు సాగడం లేదు. మండల కేంద్రమైన ముధోల్ తో పాటు వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులకు నిర్వహణ భారంగా మారుతుంది. గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు ఇంటింటా తిరుగుతూ చెత్తను ట్రాక్టర్లు సేకరించి డంపింగ్ యార్డులు వేయడం వంటి పనులు చేపట్టాలి. అదేవిధంగా వర్షాకాలం కావడంతో దోమల బెడదను నివారించేందుకు విధిగా ఫాగింగ్ను నిర్వహించాలి. ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు బోరు మోటర్లను ఎప్పటికప్పుడు రిపేరు చేయాలి. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ సైతం చేపట్టాలి. శానిటేషన్ మెటీరియల్ కు అవసరమైన నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు సొంతంగా కొంత ఖర్చు చేస్తూ నెట్టుకొస్తున్నారు. దాదాపు 12 నెలల నుండి గ్రామపంచాయతీలకు నిర్వహణకు అవసరమయ్యే నిధులు రాక ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలవకుండా కార్యదర్శులు పనులను ముందుకు సాగిస్తున్నారు. నిధుల కొరతతో పంచాయితీల్లో అభివృద్ధి నత్త నడకన సాగుతుంది. పాలకవర్గాల గడువు తీరిన తర్వాత పంచాయతీలకు వచ్చిన నిధులు ట్రాక్టర్ల ఇన్స్టాల్మెంట్ కొరకు బ్యాంకులు తీసుకున్నాయి. దాని తర్వాత మాత్రం నిధులు రాక పంచాయతీల్లో పనులు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం స్పందించి పాలకవర్గాలకు ఎన్నికలు జరిగే వరకైనా గ్రామపంచాయతీలకు రోజువారి నిర్వహణకు అవసరమైన నిధులు మంజూరు చెయ్యాలని కోరుతున్నారు.

## ధర్పల్లిలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండలంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి పుట్టల్లో ఆవుపాలు పోయడానికి మహిళలు పుట్టల వద్ద బారులు తీరారు. పుట్టల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, జొన్న అటుకులు పుట్నాలతో నైవేద్యం సమర్పించి ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవత అనుగ్రహం తమ కుటుంబాలపై ఉండాలని మహిళలు ఆకాంక్షించారు.

## మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్‌కు బార్ అసోసియేషన్ సన్మానం




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి సేవా భావంతోనే ఉన్నత పదవులు లభిస్తాయి అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి కె. నాగేశ్వర్ రావు అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ జడ్జెస్ అసోసియేషన్ ఎన్నికల్లో మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ ఈసి మెంబర్ గా గెలుపొందిన సందర్భంగా ఆయనకి మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయినా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి జ్యుడిషియల్ అధికారుల సంఘానికి జగిత్యాల జిల్లా నుండి అరుణ్ కుమార్ ప్రాధాన్యత వహించడం మన అందరికీ గర్వకారణంగా ఉందన్నారు. మెట్ పల్లి న్యాయధికారీగా ఉన్న అరుణ్ కుమార్ భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. బార్ అసోసియేషన్ సన్మానం తనపై మరింత బాధ్యత పెంచిందని సన్మాన గ్రహీత, జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రామ్ దాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, ఈసి మెంబర్లు కట్ట నర్సాగౌడ్, మన్నె గంగాధర్, బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిన సిట్ల భర్తీ కి అర్హులు దరఖాస్తు చేసుకోవాలి



**చట్టం, సారంగాపూర్:** సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి ఆదేశాల మేరకు సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల జామ్ లో మిగిలిపోయిన సీట్లకు తేది: 31072025 న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపీసీ గ్రూపుల్లో కౌన్సిలింగ్ నిర్వహించి అడ్మిషన్స్ చేసుకుంటామని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సంగీత ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమయొక్క మార్చి 2025 పదవతరగతి టీసీ, బోనాఫైడ్, కుల, ఆదాయ (01.01.2024 తర్వాత తీసుకున్న) ధ్రువీకరణ పత్రములతో కళాశాలలో ఉదయం.9 గంటలనుండి 1.00 గంట వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారికి మధ్యాహ్నం 2గంటలకు కౌన్సిలింగ్ నిర్వహించి, రిజర్వేషన్, మెరిట్ ఆధారంగా కేటాయింపు ఉంటుందని స్పష్టం చేశారు.

## సారపాక సుందరయ్య నగరంలో మాస్ లైన్ ప్రోగ్రాం నిర్వహణ



**చట్టం, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** బూర్గంపాడు మండలంలోని సారపాక సుందరయ్య నగరంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మాస్ లైన్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం కల్పించాలన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ పరిస్థితి చాలా దారుణంగా ఉండటంతో, మంచినీటి పైపులు లీకై డ్రైనేజీలో కలిసిపోతుండడంతో నీటికి వాసన వచ్చి ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నట్టు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి కుటుంబానికి ఇప్పించాలన్నారు. ప్రస్తుతం సుందరయ్య నగరంలో సుమారు 50 కుటుంబాలు తాత్కాలికంగా రేకులు వేసుకొని, పర్దాలు కట్టుకొని నివసిస్తున్నట్టు తెలిపారు. ఇంటి నంబర్లు మంజూరు చేయాలని, కరెంటు స్తంభాలు లేకపోవడంతో సర్వీస్ వైర్లు ఇళ్ల మీద పడుతున్న పరిస్థితి ప్రమాదానికి దారి తీయొచ్చని హెచ్చరించారు. రేషన్ కొత్త కార్డులు ఇవ్వాలన్నారు

## చందుపట్ల రాజిరెడ్డికి సన్మానం



**చట్టం/పరకాల;** ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీల జిల్లా ఫోరం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ పాలక మండలి సభ్యులు ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న), డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, భోగం కమల, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, బుడిమే రాజయ్య, ఎండి రంజాన్, గాదే విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల సందడి



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి తల్లిదండ్రులు నాగుల పంచమి సందర్భంగా మరియు అన్న దమ్ములు అక్క చెల్లెలు వద్దకు వచ్చి ఆశీర్వాదము తీసుకున్నారు అన్నదమ్ములకు అక్క చెల్లెళ్లకు పాలు నీళ్లతో కండ్లు కడిగి పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నాగుల పంచమి పండుగ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అన్నదమ్ములు అక్క చెల్లెలు అమ్మలతో పాఠశాల మైదానం సందడిగా మారింది

## నాగ పంచమి మహోత్సవాలలో పాల్గొన్న కుడా చైర్మన్



**చట్టం/పరకాల ;** ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో కొలువైన ఓషధీశ్వర మానసాదేవి సహిత నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి (నవనాగ క్షేత్రం) దేవస్థానంలో ఈరోజు నాగ పంచమి మహోత్సవానికి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు గంటా సీతారామారావు, ఆలయ అర్చకులు మరియు మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల రమణా రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు, మహదాశీర్వచనం అందచేశారు.

## కాటేపల్లి లో భూభారతి సర్వే



**చట్టం పెద్ద కోడపగల్;** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామంలో మంగళవారం భూభారతి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా గిర్దవార్ చందూరి అంజయ్య మాట్లాడుతూ ఇటీవల కాటేపల్లి గ్రామంలో జరిగిన భూభారతి రెవిన్యూ సదస్సులో 10మంది రైతులు తమ భూమిని సర్వే చేయాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సర్వే చేసి రిపోర్ట్ ను తహసీల్దార్ కు సమర్పిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట సర్వేయర్ వెంకట్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, నాయకులు బోధనం విట్టల్,ఆకుల రాంచందర్,రాజు దేశాయ్, జంగం రమేష్ ,చౌటకూరి క్రాంతి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం, కమలాపూర్:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం స్టేట్ హైవే రోడ్డు పై ఉప్పల్ లో నిర్మాణం జరుగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ ,మాజీ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు తడక శ్రీకాంత్, మాట్ల రమేష్ మరియు కాంగ్రెస్ బృందం సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. గత ఆరు సంవత్సరాల క్రితం మొదలైన ఆర్ఓబి నిర్మాణ పనులు నత్త నడకతో ముందుకు కదలక రైల్వే గేట్ వద్ద గంటల తరబడి ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దానిపై, కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ ఆర్ఓబి అసంపూర్తి నిర్మాణం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి, మారపల్లి మహేష్, వాసాల శ్రీనివాస్, మొండెదల నాగరాజు లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని నిలదీసిన క్రమంలో, వారు కళ్ళు తెరిచి ఆర్ఓబి నిర్మాణ పనులను ప్రారంభించారని ఇట్టి ఆర్ఓబి నిర్మాణ పనులు మొత్తం ఒక నెలరోజుల లోపు పూర్తి అవుతాయని రైల్వే శాఖ అధికారులు నిర్మాణ కాంట్రాక్టర్ చెప్పడం జరిగింది. ఈ ఆర్ఓబి నిర్మాణ కదలిక అనేది సంపూర్ణంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమ ఫలితమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, ఆకినపల్లి బిక్షపతి నిగ్గుల లింగయ్య, విష్ణు దాసు వంశీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య , ఓబీసీ నాయకులు బాలపురి కనకరత్నం కొండా రమేష్,పోతనవేన రాజ్ కుమార్ ఇస్తారి, పాక చంద్రమౌళి, మిట్టపల్లి కుమార్, పూదరి రమేష్ ఏంబాడీ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుపాల వితరణ

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నాగుల పంచమిని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారు ఆవుపాల వితరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు మరియు ప్రెసిడెంట్ శంకర్ గారు మాట్లాడుతూ పవిత్రమైన నాగుల పంచమి రోజున ఆవుపాలని వితరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని సుమారు 100 మందికి పైగా ఈ ఆవుపాలని ఈరోజు పంచడం జరిగిందని ఈ ఆవుపాలని వితరణ చేయడం వల్ల కాలనీవాసులు మరియు కామారెడ్డి ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు, ప్రెసిడెంట్ శంకర్ , సెక్రటరీ కృష్ణ హరి, ట్రెజరర్ రమణ, రాజనర్సింహారెడ్డి, బాలకిషన్, నాగభూషణం, సుధాకర్ రావు, అమర్,తదితరులు పాల్గొన్నారు




## నవనాథపురం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షున్ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ నియోజకవర్గంలోనీ ఆలూర్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఇటీవల సందర్శించిన సందర్భంగా ఆర్మూర్ నవనాథపురం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోబడిన గంధం చిరంజీవిని ఆయన శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఎంపిటిసి మల్లేష్, తంబూరి శ్రీనివాస్, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి 25 వేలు విరాళం అందజేసిన చేసిన మహేష్ గుప్తా



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఉసిరిక పల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం ప్రముఖ సంఘ సేవకులు శివ్వంపేట మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా అంబేద్కర్ సంఘం సభ్యులకు మేరకు అడిగిన వెంటనే కాదనకుండా తక్షణమే 25 వేల రూపాయలు బి ఆర్ఎస్, సీనియర్ నాయకులు కృష్ణారావు చేతుల మీదుగా అంబేద్కర్ సంఘం సభ్యులకు మంగళవారం నాడు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రముఖ సంఘ సేవకులైన మహేష్ గుప్తాకు ఉసిరికాయ పల్లి గ్రామం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు ప్రకటించారు. మహేష్ గుప్తా ఒక మహానుభావుడిగా అభివర్ణిస్తూ వారు ఆయనను కొనియాడారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు నీరుడు కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు నరేందర్, వేణు కుమార్, కృష్ణ, కందనపల్లి కుమార్, సాదుల భాస్కర్ తదితరులు ఉన్నారు.

## నాగుల పంచమి సందర్భంగా ధ్యాన లింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల నాగుల పంచమి పండుగ, పర్వదినాన్ని పురస్కరించుకొని అయ్యప్ప నగర్ నగర్ లో కొలువై ఉన్న, శ్రీ ధ్యాన లింగేశ్వర స్వామి ఆలయంలోని, పూజలు అంగరంగ వైభవంగా, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, అమర్ రావు మాట్లాడుతూ ప్రతి ఏటా, ఈ ఆలయంలో, అర్చనలు పూజలు, యజ్ఞలు,హోమాలు జరిపించి, వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రజలు సుఖశాంతులతో, ఆరోగ్యంగా వర్ధిల్లాలని, పూజలు జరుపుతామని తెలిపారు., ఈ భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో, విచ్చేసి, పిల్లలు, మహిళలు పుట్టలో పాలు పోసుకొని మొక్కులు చెల్లించుకున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొని తమ వంతు సేవ చేశారని పండితులు తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయుటకు ఒత్తిడి చేయాలి



**చట్టం వలిగొండ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయుటకు ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూ ణంనేని సాంబశివరావుకు ఉద్యమకారుల ఫోరం నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం సిపిఐ మహాసభలకు వలిగొండకు వచ్చిన సందర్భంగా వినతి పత్రం అందజేశారు. అలాగే శాసనసభలో ఉద్యమకారుల అంశం లేవనెత్తినందుకు ఉద్యమకారులు సాంబశివరావుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టి యు.ఎఫ్ నాయకులు జోగు అంజయ్య, శీలం స్వామి, మారగోని శ్రీనివాస్, బత్తిని రవీందర్, ఎక్కల దేవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులలో చెత్త దోమల నివారణకు చర్యలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పలు వార్డుల లో కోనేరు, కాల్వగడ్డ, గురుజు ప్రాంతం, కాగజ్ పూర ప్రాంతాలలో పట్టణ మున్సిపల్ కమిషనర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి 30వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎంబేరి సత్యనారాయణ సందర్శించి చెత్త దోమల నివారణకు నాలాలపై బ్లీచింగ్ ఫౌడర్ వేయాలి నాలాలు ఎప్పటికప్పుడు తీయాలని రోడ్లు చెత్తలేకుండా పరుశుద్ధ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు పలు వార్డు సమస్యల గురించి కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ ఎంబేరి సత్యనారాయణ కమిషనర్ కు వివరించారు.

## ధర్పల్లి సహకార బ్యాంక్ మేనేజర్ గా అంతిరెడ్డి శ్యామ్ బాధ్యతల స్వీకరణ




**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి సహకార బ్యాంకు మేనేజర్ గా అంతిరెడ్డి శ్యామ్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన కే. కాశీనాథ్ రావు జిల్లా కేంద్రంలోని ప్రధాన కార్యాలయానికి బదిలీపై వెళ్లడంతో జక్రాన్పల్లి సహకార బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న శ్యామ్ బదిలీపై ధర్పల్లికి వచ్చారు. వినియోగదారుల సహకారంతో బ్యాంకు ను మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతనంగా వచ్చిన బ్యాంక్ మేనేజర్ శ్యామ్ కి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నవీన్ ,శ్రీనివాస్, రషీద్, వాజిద్, రాకేష్ ,రాజు, నరసయ్య, లక్ష్మణ్, నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చాక మేమే రోడ్డుపై చర్యలు ప్రారంభించాం: కథలాపూర్ కాంగ్రెస్



**చట్టం కథలాపూర్ :** కథలాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన రోడ్డుపై గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడింది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత, స్థానిక శాసన సభ్యుడి కృషితో ముఖ్యమంత్రి సహకారంతో మోడల్ స్కూల్ రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయి. గత నెలలోనే సైడ్ డ్రైన్ పనులు ప్రారంభించబడ్డాయి. ప్రస్తుతం వర్షాల కారణంగా డ్రైన్ పనులు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. ఇవి పూర్తయ్యాక వెంటనే సీసీ రోడ్డును నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అజీమ్ మాట్లాడుతూ, ఈ రోడ్డు అంశాన్ని పరిగణనలోకి తీసుకొని చర్యలు చేపట్టింది అధికార కాంగ్రెస్ పార్టీయే అని స్పష్టం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల కోసం కాకుండా, ప్రజల ప్రయోజనార్థంగా ఈ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిచలా సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంబల శంకర్, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ, నాయకులు రాజు, ఎండీ రేహాన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి చిత్రం వేసిన రామకోటి రామరాజు



**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతన ఆలోచనతో శివ లింగం, నాగ దేవత చిత్రాలను అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రాన్ని రూపొందించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నారు సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతు భక్తిశ్రద్దలతో మహిళలు ఉదయమే గుడికి వెళ్లి నాగదేవతకు పాలు పోసి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. శ్రావణమాసం ఆధ్యాత్మికతకు నిలయం అన్నారు. శ్రావణమాసం అంతా కూడా భగవన్నామ స్మరణలో గడపాలన్నారు.

# పంటలు రసాయనాల వినియోగం – ప్రజారోగ్యంపై ప్రభావం



భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. రుతుపవనాలపై ఆధారపడి సాగే ఈ వర్షాకాలపు వ్యవసాయం (ఖరీఫ్) దేశ ఆహార భద్రతకు వెన్నెముక. ఈ కాలంలో వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు (కందులు, పెసలు, మినుములు), పత్తి, వేరుశనగ వంటి పంటలను విస్తారంగా సాగు చేస్తారు. వర్షాలు సకాలంలో, సమృద్ధిగా కురిస్తే రైతన్న ముఖంలో సంతోషం వెల్లివిరుస్తుంది. ఈ వర్షాకాల సమయం లో రైతులు ఇంటి వద్ద కంటే పొలం వద్దనే పంట పండించే పనిలో నిమగ్నం అవుతారు. కానీ తెగుళ్ల బెడద రైతులను నిరంతరం సవాలు చేస్తూనే ఉన్నాయి. వీటన్నిటిని తట్టుకొని నిలబడడానికి చేసే అప్పులు వాటిని తీర్చాలనే అధిక దిగుబడి ఆశతో, గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు విత్తనము నాటే రోజునుండి వాడే రసాయన మందులు, ఎరువులు భూమిని, నీటిని కలుషితం చేయడమే కాకుండా, చివరికి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అధిక తేమ, వెచ్చని వాతావరణం పురుగులకు, తెగుళ్లకు అనుకూలం. దోమపోటు, అగ్గి తెగులు, బూడిద తెగులు, కాండం తొలిచే పురుగులు, పచ్చ పురుగులు, వంటివి వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలను భారీ నష్టాన్ని కలిగిస్తాయి. వీటికి తోడు కలుపు మొక్కలు పెరగడం కూడా దిగుబడిని తగ్గిస్తుంది. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి, అధిక దిగుబడి సాధించి నష్టాల నుండి బయటపడటానికి రైతులు తరచుగా రసాయన ఎరువులు పురుగు మందులు కలుపు మందులపై ఆధారపడ్తారు.నత్రజని, భాస్వరం, పొటాష్‌వంటి ఎరువులను పంట ఎదుగుదలకు, అధిక దిగుబడికి విరివిగా వాడుతున్నారు. ఇవి పంటలకు తక్షణ పోషణనిచ్చినప్పటికీ, భూసారాన్ని దీర్ఘకాలంలో దెబ్బతీస్తాయి. కీటకాల బారి నుండి పంటను రక్షించడానికి క్లోరిపైరిఫాస్, ఎండోసల్ఫాన్, మోనోక్రోటోఫాస్, థయోమెథాక్సామ్ వంటి విషపూరిత పురుగుమందులను ఉపయోగిస్తున్నారు. వీటిని పిచికారీ చేయడం ద్వారా పురుగులు నశించినప్పటికీ, అవి పంటపై అవశేషాలుగా మిగిలిపోతాయి.కలుపు మొక్కల నివారణకు గ్లైఫోసేట్, అట్రాజిన్ వంటి కలుపుమందులను వాడుతున్నారు. ఇవి కలుపును సమర్థవంతంగా నివారిస్తాయి కానీ, మట్టిలో కలిసిపోయి భూమిలోని సూక్ష్మజీవులను ప్రభావితం చేస్తాయి. ఈ మందుల వాడకం వల్ల పంట నాణ్యత తగ్గడం, భూగర్భ జలాలు కలుషితం కావడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వంటి దుష్ప్రభావాలు జరుగుతాయి. ప్రజలు రసాయన ఎరువులు పురుగు మందులతో పండించిన వారి, జొన్న కందులు పెసలు వంటి ఆహార పంటలు వినియోగిండం వలన పురుగు మందులలోని కార్సినోజెనిక్ శరీరంలో చేరడం వలన క్యాన్సర్ లు వచ్చే అవకాశం పెరుగుతుంది.కొన్ని పురుగుమందులు నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. పార్కిన్సన్స్ వ్యాధి, అల్జీమర్స్, జ్ఞాపకశక్తి లోపం, దృష్టి సమస్యలు, నరాల బలహీనత వంటివి వస్తాయి. పిల్లల్లో ఏకాగ్రత లోపం, అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ వంటి సమస్యలకు కూడా ఇవి కారణమవుతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఎండోక్రైన్ డిస్రప్టింగ్ కెమికల్స్ అని పిలువబడే కొన్ని పురుగుమందులు శరీరంలోని హార్మోన్ల పనితీరును ప్రభావితం చేస్తాయి. ఇది సంతానలేమి సమస్యలు, థైరాయిడ్ సమస్యలు, మధుమేహం, ఊబకాయం వంటివాటికి దారితీస్తుంది.పురుగు మందుల అవశేషాలు జీర్ణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఇది వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, కాలేయ సమస్యలు, మూత్రపిండాల వ్యాధులకు దారి తీస్తుంది. పురుగుమందుల స్ప్రేయింగ్ సమయంలో గాలిలో కలిసే రసాయనాలు శ్వాస సంబంధిత సమస్యలను పెంచుతాయి.పిల్లల రోగనిరోధక శక్తిపై, మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ రసాయనాల అవశేషాలు పంటలలోనే కాకుండా, భూమిలో, నీటిలో, పశువుల దాణాలో కూడా ఉండి, ఆహార గొలుసు ద్వారా మానవుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆహార పదార్థాలను ఎంత శుభ్రం చేసినా, లోపల ఇంకిపోయిన రసాయనాలను పూర్తిగా తొలగించడం కష్టం. కావున సేంద్రియ వ్యవసాయం అవశ్యకమై ఉన్నది.అధిక దిగుబడి ఆశతో పంటను కాపాడుకోవడానికి అధిక దిగుబడి సాధించి నష్టాల నుండి బయటపడటానికి రైతులు తరచుగా రసాయన ఎరువులు, పురుగుమందులు, కలుపుమందులపై ఆధారపడతారు. అధిక దిగుబడి పేరుతో రసాయనాలకు అలవాటుపడిన వ్యవసాయ విధానం ప్రస్తుతానికి ఆహార ఉత్పత్తిని పెంచినా, దీర్ఘకాలంలో మానవజాతి మనుగడకు, పర్యావరణానికి పెను ముప్పుగా పరిణమిస్తోంది

***ఇపుడు చేయాలిసింది సేంద్రీయ వ్యవసాయం**

రసాయన ఎరువులు, పురుగుమందులకు బదులుగా సేంద్రీయ ఎరువులు (పశువుల ఎరువు, కంపోస్ట్), జీవన ఎరువులు (బ్యాక్టీరియా, శిలీంధ్రాలు), వేప నూనె వంటి సహజసిద్ధమైన పురుగు నివారణ పద్ధతులను ప్రోత్సహించాలి. పంటల మార్పిడి చేయడం, సరైన సమయంలో విత్తడం, యాంత్రిక పద్ధతులు పురుగులను చేతితో ఏరివేయడం వంటి పద్ధతులను అవలంబించాలి. ఒకే రకమైన పంటను కాకుండా, వాతావరణానికి, నేల స్వభావానికి అనుగుణంగా వివిధ రకాల పంటలను పండించడం వల్ల తెగుళ్ల బెడద తగ్గుతుంది, భూసారం మెరుగుపడుతుంది. ప్రభుత్వం, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లించడానికి శిక్షణ కార్యక్రమాలు, ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలి. ప్రజలు కూడా ఆరోగ్య స్పృహతో సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. దీనివల్ల సేంద్రీయ వ్యవసాయానికి డిమాండ్ పెరిగి రైతులు ఆ దిశగా అడుగులు వేస్తారు. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, రైతులు, మరియు వినియోగదారులు అందరూ కలిసికట్టుగా కృషి చేసినప్పుడే ఆరోగ్యకరమైన ఆహారం, ఆరోగ్యకరమైన సమాజం, సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమవుతుంది. రసాయన రహిత వ్యవసాయం మన భవిష్యత్ తరాలకు మనం అందించే అత్యంత విలువైన వారసత్వంగా ఉండాలి.

**దుప్పటి. మొగిలిఉపాధ్యాయులు భూపాలపల్లి**

## బిచ్కుందలో ఘనంగా నాగుల పంచమి పూజలు



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో నాగుల గుడిలో నాగుల పంచమి పండుగ వేడుకలను ఘనంగా మహిళ సోదరీమణులు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు తమ పుట్టింటికి రావడం ఆనవాయితీగా పూర్వీకుల నుండి వస్తుంది, పంచమి పండుగ వచ్చిందంటే పెళ్లి లు చేసి అత్తగారింటికి పంపిన అమ్మాయిల తల్లిదండ్రులు తిరిగి తమ బిడ్డను పండుగ సందర్భంగా గ్రామాలకు ఆహ్వానించి వారికి పుట్టింటి సారీ పెట్టి గౌరవించడం ఇక్కడి ప్రాంతం వాసుల సాంప్రదాయం. ఈ సందర్భంగా గ్రామాలలో మహిళలు కొత్త బట్టలు ధరించి పాము పుట్టలు దగ్గరికి వెళ్లి పూజలు చేసి పుట్టలో పాలు పోస్తారు, ఇంటి వద్ద కూడా పాము ఆకారంలో గోడలకు చిత్రాలు వేసి వాటికి వెండితో చేసిన పాము కళ్ళను అతికించడం వాటికి పూజలు చేస్తూ నైవేద్యాలు అందిస్తారు, అనంతరం వారి సహోదరులకు ఒక్కసారి నీళ్లతో ఒక్కసారి కాళ్ళను కడగడము జరుగుతుంది అనంతరం సహోదరులు వారి అక్క చెల్లెలు అన్నదమ్ములకు ఆశీర్వాదం ప్రసాదించి మిఠాయిలు తినిపించుకుంటారు , పండుగ సందర్భంగా గ్రామాలలో సాయంకాలం సమయంలో మహిళలందరూ ఒకచోటకు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో ఒకరికి ఒకరు అలై బలై చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు.

## అందుబాటులో ఉన్న ఎరువులను స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలన్నీ రైతులకు తెలిసేలా స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండలంలో గల గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా దుకాణానికి సంబంధించిన వివరాలు కంప్యూటర్లో పరిశీలించారు. క్రయ విక్రయాలకు సంబంధించి రసీదు పుస్తకాలను తనిఖీ చేశారు. దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా, ఎరువులు, ఇతర పురుగుల మందుల వివరాలను ఎరువుల దుకాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు గుర్తింపు పొందిన సంస్థలు తయారు చేసే నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. రైతులకు వారు వేసిన పంటను బట్టి, భూసారాన్నిబట్టి తగిన మోతాదులో అవసరమైనన్ని ఎరువులను ఇవ్వాలన్నారు. జిల్లాలో తగినంత యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా, ఇతర ఎరువుల క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలన్నీ జాగ్రత్తగా పొందుపరచాలని సూచించారు. గడువు ముగిసిన పురుగుల మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించవద్దని తెలిపారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్న మహిళలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నాగుల పంచ వేడుకలు మహిళా మూర్తులు ఘనంగా జరుపుకున్నారు. హిందూ సాంప్రదాయ ఆనవాయితీ ప్రకారం శ్రావణమాసంలో జరుపుకునే పుట్టింటి ఆడబిడ్డల మొదటి పండుగ నాగుల పంచమి. ఈ సందర్భంగా ఆడబిడ్డలు ఆలయాలలో పుట్టలో ఆవు పాలు, పూలు, పండ్లు, నైవేద్యాలతో కొలిచి మొక్కులు తీర్చుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఎల్లవేళలా చల్లగా ఉంచాలని నాగదేవతను భక్తులు వేడుకున్నారు.

## గడ్డం పైపుల రాజిరెడ్డి పరిపూర్ణమైన వ్యక్తి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** గడ్డం పైపుల రాజిరెడ్డి పరిపూర్ణమైన వ్యక్తి అన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి శివారులో గల రెడ్డి సంఘంలో మంగళవారం రోజు ఆర్మూర్ రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, సంఘ సంస్కర్త గడ్డం పైపుల రాజిరెడ్డి విగ్రహ ఆవిష్కరణ చేసిన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆర్మూర్ రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఆయన ఒక సంఘ సంస్కర్త, రెడ్డి కులస్తులకు ఆదర్శంగా నిలిచిన మహా వ్యక్తి అన్నారు. రెడ్డి సంఘం భవన నిర్మాణంలకు ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఈ రోజు ఆయన విగ్రహం ఆవిష్కరణ చేయడం ఆయనకు మనం ఇచ్చిన గౌరవం అన్నారు. నిస్వార్థంగా సమాజ సేవలను చేసిన మహా వ్యక్తి అన్నారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం కొరకు కృషి చేసిన విధానం, అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు హనుమంత్ రెడ్డి, మారుతి రెడ్డి, లోక భూపతి రెడ్డి, జీవి నరసింహ రెడ్డి, చరణ్ రెడ్డి, ఆయన కుమారుడు హేమంత్ రెడ్డి, చెల్లెళ్ళు విజయ, చిన్నమ్మ, కూతుర్లు సరిత రాజేశ్వర్ రెడ్డి, సునీత రాజశేఖర్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి పూజలు

**చట్టం, కథలాపూర్ :** కథలాపూర్ మండలంలోని గ్రామాల్లో మంగళవారం రోజున. నాగులపంచమి సందర్భంగా స్థానిక వెంకటేశ్వర ఆలయంతో పాటు వివిధ ఆలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి పంచదార, పళ్ళు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దంపతులంతా నాగదేవత విగ్రహాల వద్ద పూజలు చేసారు. ప్రజలను చల్లంగ చూడు చూడుతల్లి అంటూ నాగులమ్మను వేడుకున్నారు.అలయాలన్ని భక్తులతో. కిటకిటలాడాయి. మండలమంత పంచమి వేడుకలతో పండుగ వాతావరణం నెలకొంది.



## ఘనంగా నాగులపేటలో నాగులపంచమి వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో స్వయంబువుగా వెలిసిన నాగులమ్మతల్లి దేవాలయ ఆవరణలో నాగ పుట్ట దగ్గర పూజలు నాగేంద్రుడికి ఇష్టమైన ఆవుపాలు, పూలు, నైవేద్యాలు సమర్పించినారు నాగపంచమి రోజునా అన్ని రకాల కాల సర్పదోషాలు, కుజ దోషం, సంతాన ప్రాప్తి కోసం, సంపూర్ణ ఆరోగ్యం కోసం, అనుకూల దాంపత్యం కోసం, ప్రత్యేక పూజలు చేసినారు కోరుట్ల, వేములవాడ, జగిత్యాల నియోజకవర్గాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## గోవా మద్యం బాటిళ్లు పట్టివేత సీజ్



**చట్టం న్యూస్ జహీరాబాద్ :** స్థానిక సర్పంచి ఎన్నికలు త్వరలో రానున్నా శుభ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేయాలంటే మాత్రం ఇప్పటి నుంచి గ్రామస్థులను, ఓటర్లను కాకా పట్టక తప్పదు. ఈ అలోచలను మదిలో పెట్టకొని కుటుంబ వ్యక్తి సభ్యులతో గోవాకు వెళ్లారు. అక్కడ గోవా అంతటా పర్యాటించారు. కారులో వెళ్లిన కుటుంబం పెద్ద అడిసెపల్లి నల్లగొండ జిల్లాకు బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో ఏకంగా 162 మద్యాం బాటిళ్లను తక్కువకు వస్తున్నాయని కొనుగోలు చేసుకొని కారులో నింపుకొని వస్తున్న సమయంలో పక్కా సమాచారం అందుకున్న డిటిఫ్ ఎస్సై హన్మంతు సింబ్బంది కలిసి జహీరాబాద్ చీరాగ్‌పల్లి ఎక్సైజ్ చెక్‌పోస్టు తనిఖీలు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న నమస్తే విలువ రూ. 1.50 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. మద్యంతోపాటు కారును కూడ సీజ్ చేయడం జరిగింది . అదేవిధంగా 112 ఫుల్ మద్యం బాటిళ్లు ,50 బాటిళ్లు 330 ఎంఎల్ బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ లిక్కర్ కేసులో జయంత్ రెడ్డి అనే వ్యక్తి అరెస్టు చేయబడినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం తెలిపారు.ఈ దాడిలో డీటీఎఫ్ సంగారెడ్డి టీమ్, జహీరాబాద్ ఎక్సైజ్ స్టేస్ టీమ్, జహీరాబాద్ చెక్‌పోస్టు టీమ్ పాల్గొన్నారు. గోవా మద్యం బాటిళ్లను పట్టుకున్న టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, మెదక్ డిప్యూటి కమిషనర్ జె.హరికిరణ్, ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చంద్‌లు అధికారులను అభినందించారు.

## నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణంలోని కొండా మల్లయ్య గార్డెన్స్ లో సిద్దిపేట అర్బన్ మండలం మరియు సిద్దిపేట రూరల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా ఇన్చార్జి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగర్వాల్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కామెంట్స్: 10 సంవత్సరాలుగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఎలా సేవచ్చేయాలనే అలోచించి ప్రజా ఉపయోగ కార్యక్రమాలను ప్రవేశ పెట్టారు. దానిలో ఒకటి కొత్త రేషన్ కార్డుల పంపిణీ. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందిస్తుంది. సిద్దిపేట అర్బన్ మరియు రూరల్ మండలాలకు దాదాపు 10 వేల కార్డులు అందిస్తున్నాము. జిల్లా వ్యాప్తంగా పాత రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల చేర్పులు, మరియు కొత్త కార్డులు కలిపి 52 వేల మందికి అదనంగా లబ్ధి చేకూరుతుంది. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యంను లబ్ధిదారులు వాడలేదు. కానీ పేద ప్రజలకు రుచికరమైన పౌష్టికహారం అందించాలినే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కారు రేషన్ కార్ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పథకం అమలు కోసం ఖర్చు చేసింది. రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం మాత్రమే కాకుండా 200 0రూపాయలకే ఫ్రీ కరెంట్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ అనేక పథకాలు ఈ కార్డుల ద్వారా అందించొచ్చు. ఇంకా బసరైన వారికి కొత్త కార్డులు అందిస్తాము, అదనంగా పేర్లను చేర్చుతాము. రాష్ట్ర ప్రభుత్వానికి 8 లక్షల కోట్ల రూపాయల రుణాలున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆపలేదు. వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజి రుణాలను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా రాష్ట్రం. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల్ని చూసి ఇతర రాష్టలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. డబ్బుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేద ప్రజలకు ఇవ్వలేదు. 12 ఏళ్ల క్రితం ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చాము అదేవిధంగా పెద్ద ప్రజలకు సొంత ఇంటి కలను నెరవేరుస్తూ మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాము. సిద్దిపేట నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినాము. జిల్లాకు మొత్తం 10 వేల ఇండ్లకు పైగా మంజూరు చేసాము. క్యాబినెట్ మీటింగ్ లో సీఎం అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా , మరియు ఇండ నిర్మాణం వేగంగా పూర్తయ్యాల పరిరక్షించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు కట్టెందుకు ప్రభుత్వం చర్య తీసుకుంది. సిద్దిపేట అభివృద్ధి కోసం అవుసరమైన నిధులు తీసుకొస్తా. అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిది. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా. జిల్లా కలెక్టర్ కె.హైమావతి కామెంట్స్:ఎన్నో సంవత్సరాలనుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం ఇప్పుడు అందిస్తుంది. జిల్లాలో 26000 కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ జరుగుతుంది. సిద్దిపేట నియోజకవర్గంలో 9971 కొత్త కార్డులను పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్డుల లో 30000 మంది సభ్యులున్నారు. 21300 సభ్యులకు పాతకార్డులలో చేర్చడం జరిగినది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని మంగళవారం రైతు వేదిక నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోదీ కే దక్కుతుందన్నారు. నియోజక వర్గంలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



**చట్టం, నారాయణరావుపేట సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండల కేంద్రంలో ఈరోజు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్మిక ఉపాధి శిక్షణ, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా ఈ పంపిణీ కొనసాగుతున్నది.

## నాగుల పంచమి సదర్భంగా డా. పెంటం స్వామి ప్రత్యేక పూజలు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ప్రజలకు నాగుల పంచమి సందర్భంగా డా. పెంటం స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ విషపూరిత కీటకాల భారీ నుండి ప్రజల సురక్షితంగా ఉండాలని మంత్రోపదేశం చేసి వృక్షాలకు పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కూడా విషపూరిత కీటకాలు కుట్టకుండా ఉండడానికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని ప్రకృతి సహజ సిద్ధమైన ఆహారం తీసుకోవాలని కల్తీ ఆహారం ను తగ్గించాలని మానవ మనుగడకు ప్రకృతి ఆధారమని దైవ భక్తి కలిగి ఉండాలని కోరారు.

## కొత్త రేషన్ కార్డులతో ప్రభుత్వ పథకాలు మరింత మెరుగ్గా అమలవుతాయి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలన్నీ మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డులను నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అర్హులైన వారందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికినీ ఎవరైనా నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మామడ మండలానికి సంబంధించి 660 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 920 రేషన్ కార్డులలో కుటుంబసభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. రేషన్ కార్డులు మంజూరైన ప్రజలందరికీ వారి గ్రామపంచాయతీలలో లబ్ధిదారులకు అధికారులు అందజేస్తారని అన్నారు.నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ తో మరింత మంది ప్రజలు ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని అన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## శివ నాగ మందిరం వద్ద మాజీ ఎమ్మెల్యే పూజలు

**చట్టంబిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలము బిచ్కుంద పట్టణ కేంద్రం లో నాగుల పంచమి సందర్భంగా శివ నాగ మందిరం వద్ద పూజారి దత్త పంతులు మాజీ జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ సిందే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గ ప్రజలు ఎల్లపుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్తించారు. అనంతరం శివ నాగ మందిరం సభ్యులు నాగ్ సిద్ధార్థ్ యూత్ వారు హన్మంత్ షిండే గారిని శాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సొసైటీ చైర్మన్ బాలు ,సొసైటీ వైస్ చైర్మన్ యాదవ్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నలచారి రాజు శ్రీహరి, శ్రీనివాస్, డాక్టర్ రాజు, బిచ్కుంద మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు హనుమాన్లు, బొమ్మల లక్ష్మణ్ బి ఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సీతారాం పల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని సీతారాం పల్లి గ్రామంలో శాసనసభ్యులు తోటా లక్ష్మీకాంతరావు ఆదేశానుసారంతో డెలికేట్ విట్టల్ రెడ్డి సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి తో కలిసి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తో పాటు సీనియర్ నాయకులు రామ్ రెడ్డి మరియు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు హనుమంత్ రెడ్డి శేఖర్ రెడ్డి అనంత్ రెడ్డి విట్టల్ విట్టల్ రెడ్డి రవి సంతోష్ రాందాస్ మారుతి కిష్టారెడ్డి శ్రీనివాస్ రెడ్డి చెన్నప్ప మరియు రేషన్ కార్డ్ లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నాగపంచమి పండుగ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ ప్రాంతంలో గల కుక్కల గుట్ట వద్ద, పాత బస్టాండ్ వద్ద గల జంబి హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో, పోచమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో గల పాముల పుట్టల వద్ద మహిళ భక్తులు బారులు తీరారు. పుట్టలో పాలు పోసి నాగ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జొన్న పేలలను నైవేద్యంగా సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా శ్రావణ మాసం పంచమి తిథి రోజున నాగపంచమి వ్రతం జరుపుకుంటారన్నారు. భక్తులు ముఖ్యంగా స్త్రీలు, ఈరోజంతా ఉపవాసం ఉండి, పాముల పుట్టలో పాలు పోసి, దగ్గరలో ఉన్న నాగ విగ్రహాలకు పూజలు చేస్తారన్నారు. నిజమైన పాములకు పాలు పోయడం వలన, వారి పూజలు ద్వాదశ నాగులకు చేరుకుంటాయి అని విశ్వాసం. ఈ వ్రతం ఆచరించడం వలన తమ తోబుట్టువులకు, కుటుంబానికి మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం అన్నారు. ఆ నాగ దేవతలు అందరిని చల్లగా చూడాలని మొక్కలు చెల్లించుకున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్లకు మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రెంజల్ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరా రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురుమే శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి కలలు నెరవేర్చడానికి పూరి గుడిసెలు లేకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇళ్ళను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరతరాలుగా ఉండిపోయి ఇందిరమ్మ ఇల్లు నాణ్యమైన పనులతో నిర్మించుకోవాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల కోసం మంజూరు కోసం ప్రియతమ నాయకుడు మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గైని సాయిలు, ఆసాని అనిల్, షబ్బీర్, ఇర్ఫాన్, గ్రామపంచా సిబ్బంది ప్రవీణ్, శంకర్, కొత్వాల్ శ్రీను, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవు పాలు పంపిణీ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జిరాయత్ నగర్ లో గత 32 సం.లుగా పవిత్ర నాగుల పంచమి పర్వదినం సందర్భంగా పీసీసీ మాజీ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, మాతృమూర్తి ఖాందేష్ గంగుబాయి, ఆధ్వర్యంలో వారి స్వంత ఇంటి వద్ద ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దాదాపు 450 మంది ప్రజలకు, భక్తులకు ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, లీగల్ కౌన్సిల్ మెంబర్, ప్రముఖ మహిళా న్యాయవాది సంగీత ఖాందేష్ మాట్లాడుతూ, మా మామ కీ.,శే., ఖాందేశ్ రామయ్య, నాగుల పంచమి నాడు ఈ ఆవుపాల పంపిణీ కార్యక్రమాన్ని గత 35సం.ల క్రితం ప్రారంభించారు. ఈ ఆనవాయితీని మా కుటుంబ సభ్యులము కొనసాగించడం గర్వకారణంగా, అదృష్టంగా భావిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, కుటుంభ సభ్యులు ఖాందేష్ గంగు బాయ్, ఖాందేష్ నరేందర్, ఖాందేష్ సురేష్, ఖాందేశ్ ఆదిత్య, ఖాందేష్ వెంకట వైభవ్, ఖాందేష్ నాగలత తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్



**చట్టం /పరకాల:** పరకాల మండలంలో కలెక్టర్ స్నేహ శబరీష్ ఎరువుల దుకాణాలు, గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. రైతులు ఆందోళన చెందవద్దని, యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని తెలిపారు.

## కడెం ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా ఎస్పీ



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో కడెం ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాన్ని పజిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల రిశీలించి ప్రమాద నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు. ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో ఈరోజు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ కడెం ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాన్ని ప్రత్యేకంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వరద ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా, అనుసంధానిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఆపత్కాల పరిస్థితులకు ముందుగానే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వరద ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా ప్రాజెక్టు పరిసర గ్రామాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**జిల్లా ఎస్పీ సూచనలు:**
ప్రజల భద్రతా దృష్ట్యా 24/7 పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటేందుకు ప్రయత్నించవద్దు. జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదు - ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎక్కడైనా వరద ఉధృతి తలెత్తిన సందర్భంలో పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు అత్యవసర సమయంలో డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్: 8712659555 ను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భనలో జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల తో పాటు, కడెం ఎస్ఐ సాయి కిరణ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



**చట్టం /పరకాల:** పరకాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జెసిబి, 6 స్వర ఆటోలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాల సందర్శన స్టాల్ ను పరిశీలించారు. వన మహోత్స వంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలను నాటారు. మున్సిపల్ కార్మిక సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన పరకాల గత పాలకుల వైఖరి వల్ల నిరాధారణకు గురైంది అని, పరకాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే వేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నానన్నారు. పరకాలలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేయబోతున్నామని, త్వరలో సెట్విన్ రాబోతుందని అన్నారు. టియుఎఫ్ఐడిసి నిధులతో డిపిఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే నలభై కోట్లతో డ్రైనేజీ, దాదాపు 11 కోట్లతో రోడ్ల అభివృద్ధి. ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు పరిశుభ్రత పాటించి పారిశుద్ధ్యలను పరిష్కరించడంలో భాగస్వాములు కావాలన్నారు. పరకాలకు పూర్వ వైభవం తీసుకురావడంలో ప్రజలు సహకరించాలని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె సుష్మ, ఆర్డీవో కె. నారాయణ, ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సోదా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ ఇవ్వాలంటూ వార్డ్ అధికారుల వినతి



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్ లతో సమానమైన పే స్కేల్ ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. గ్రూప్4 ద్వారా ఎంపికై డిసెంబర్ 2024లో ఉద్యోగంలో చేరిన వార్డ్ అధికారులు తమకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ లతో సమానంగా 2428072850 పే స్కేల్ కల్పించాలని కోరుతున్నారు. ప్రస్తుతం వార్డ్ అధికారులకు 2224067300 పే స్కేల్ అమలవుతుండటంతో అవమానాలు, విధుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వార్డ్ అధికారులు మున్సిపల్ అభివృద్ధిలో కీలకంగా పని చేస్తుండగా, ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్స్, శానిటేషన్, భువన్ సర్వే వంటి బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. డిగ్రీ అర్హతతో నియమితులైన తమకు న్యాయమైన స్కేల్ ఇవ్వాలని, ఇప్పటికే రెవెన్యూ శాఖ నుంచి వచ్చిన వారికీ జూనియర్ అసిస్టెంట్ స్కేల్ అమలవుతోందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1862మంది వార్డ్ అధికారుల పే స్కేల్ సవరించాలని కోరుతూ, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సెలింగ్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. జూలై 31, 2025 గురువారం న అన్ని జిల్లాల్లోని సంబంధిత గురుకుల కళాశాలల వద్ద ఈ కౌన్సిలింగ్ చేపట్టనున్నారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో పరిమిత ఖాళీలను భర్తీ చేయడం లక్ష్యంగా ఈ కౌన్సిలింగ్ ఉంటుంది. మార్చి 2025లో నిర్వహించిన ఎస్ఎస్సీ, సీబీఎస్ఈ లేదా ఐసీఎస్ఈ పరీక్షల్లో ఒకేAttemptలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులు. ఎంపిక ప్రక్రియలో మార్కులు సమానంగా ఉన్న సందర్భంలో ఎంపీసీ గ్రూప్ అభ్యర్థుల కోసం గణితం, సైన్స్ మార్కులను, బైపీసీ అభ్యర్థుల కోసం సైన్స్, గణితం మార్కులను ఆధారంగా తీసుకుంటారు.

## సర్వే నిర్వహించి క్యాంపులు చేపట్టాలి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** జంగంపల్లి ఆస్పత్రి పరిధిలో ఫీవర్ సర్వే చేపట్టి డెంగీ కేసులు ఎక్కడైనా నిర్ధారణ అయితే క్యాంప్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వైద్యులను ఆదేశించారు.ఆయన మంగళవారం భిక్కనూరు మండలం జంగంపల్లి పల్లె దవాఖానాను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఓపీ, ఏఎన్సీ చెకప్ తదితర వివరాలను ఆరా తీశారు. ఆస్పత్రి పరిధిలో తరచూ ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా డెంగీ వంటి వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే వైద్యులను అప్రమత్తం చేసి మెడికల్ క్యాంప్లను నిర్వహించాలని ఆదేశించారు.పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని, శానిటేషన్ పనులు సక్రమంగా జరగాలని ఆదేశించారు. ఆస్పత్రిలో నిర్వహించే రోజువారీ కార్యక్రమాలను రిజిస్టర్లలో నమోదు చేయడంతోపాటు వాటిని ధృవీకరించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, డిప్యూటీ వైద్యాధికారి ప్రభుకిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైస్ మిల్స్ కాలుష్యం ! బ్రతికేది ఎలా?

- బూడిద , దుర్వాసన వెదజల్లే పొగ
- బాయిలర్ వ్యర్థ జలాల విడుదల
- బృందావన్ కాలనీ వాసుల ఆవేదన*



**చట్టం పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి పక్కనే ఉన్న రైస్ మిల్స్ నుండి వచ్చే బూడిద దుర్వాసన వెదజల్లే పొగ , బాయిలర్ దుర్వాసన వెదజల్లే జలాల విడుదల కారణంగా రైస్ మిల్స్ పక్కన ఉన్న బృందావన కాలనీ వాసులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. పరిసరాల పరిశుభ్రత లోపిస్తుందని రైస్ మిల్స్ నుండి వచ్చే వ్యర్థ జలాలను అక్కడ ఏర్పాటు చేసిన కుంటలో మురుగు నీరు చేరి ఉండడం కారణంగా ఆ కుంటలోకి పందులు రావడం ,దోమలు తయారవడం వీటి పక్కనే ఉన్న బృందావన కాలనీ పిల్లలు ఇటువంటి పరిసరాలలో ఆడుకోలేకపోవడం,ఈ రైస్ మిల్ పెద్దపల్లి నుండి కరీంనగర్ ప్రధాన రహదారి పక్కన ఉండడం బృందావన కాలనీ ప్రజలు వారి పిల్లల్ని రోడ్డు పరిసరాల్లో బస్సు ఎక్కించాలన్న ప్రజలు అక్కడ నుండి బయటికి వెళ్లాలన్న అక్కడ నిలబడే పరిస్థితి లేదు. విపరీతంగా దుర్వాసన వస్తుందని బృందావన కాలనీ వాసులు సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు కి ఫిర్యాదు దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా బృందావన కాలనీవాసులు మాట్లాడుతూ... రైస్ మిల్స్ నుండి వచ్చే వ్యర్థ జలాలు , బూడిద పొగ కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నామని ఒకరికి క్యాన్సర్ కూడా వచ్చిందని , పిల్లలకు జ్వరాలు వస్తున్నాయని ఈ విషయంపై పలుమార్లు అధికారులకు తెలిపిన ఎవరు పట్టించుకోవడంలేదని ముఖ్యంగా పెద్దపల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశం కి ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు.బృందావన కాలనీ లో నివాసముంటున్న అడ్వకేట్ కుమ్మం.సంతోష్ మాట్లాడుతూ.... మేము ఈ కాలనీలో ఉండాలా ? వెళ్లాలా ? అన్న పరిస్థితి ఏర్పడిందని రైస్ మిల్స్ నుండి వచ్చే బూడిద పొగ వ్యర్థ జలాల విడుదల కాలనీవాసులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అనేక వ్యాధులు రోగాలు వచ్చే అవకాశం ఉందని, రైస్ మిల్స్ కారణంగా మేము ప్రశాంతంగా జీవించలేకపోతున్నామని సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి రైస్ మిల్స్ నుండి వెలువడే వ్యర్థాలు, బూడిద, పొగ నుండి బృందావని కాలనీ ప్రజలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట కనకయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, శేఖర్, రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, టి. మల్లేష్, కామ రాజయ్య, జయంతి తిరుపతి, వెంకట్ రెడ్డి, యాదగిరి, సతీష్, శంకర్, మధు, లక్ష్మీనారాయణ, బషీరుద్దీన్, కృష్ణ, రాజేశం, ఎల్ రవి, గట్టయ్య, ఏ. శ్రీనివాస్, సలీం, మోహన్, బాల్ రెడ్డి, సుప్రజ, రామచందర్, మొగిలి, చారి, దేవేందర్ రెడ్డి, లక్ష్మి, అహ్మద్ జానీ, నర్సయ్య, సమ్మిరెడ్డి, విట్టల్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి చొరవతీసుకొండి : టిడిపి



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టిపిసి లో ఉన్నటువంటి ఈఎస్ఐ హాస్పిటల్ ని సందర్శించడం జరిగింది.ఈ హాస్పిటల్లో సరైన స్టాఫ్ లేదు డాక్టర్ల వసతి కూడా తక్కువగానే ఉంది రెండు జిల్లాలలో ఉన్నటువంటి సంఘటిత సంఘటిత కార్మికులు సింగరేణి కార్మికులతో కలిపి దాదాపుగా 50వేల కార్డులు ఉన్నవి. వాటికి సరిపడా డాక్టర్లు లేక కార్మికులు ఎంతో ఇబ్బంది కి గురవుతున్నారు. అదేవిధంగా హాస్పిటల్లో కూడా రోగానికి తగ్గట్టు మందులు లేక ఎంతో సతమాతమవుతున్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకొని కార్మికులు తగ్గట్టుగా మందులు సరఫరా చేయించాలని రామగుండం తెలుగుదేశం పక్షాన కోరుకుంటున్నాం.అదేవిధంగా ఈ యొక్క పరిశ్రమకు ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో మంజూరైన ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మాణం ఇంకా ప్రారంభం కాకపోవటం ఇక్కడున్న కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 100కోట్లు విడుదల చేసిందని చెప్పడం జరిగింది. దీనికి కారణం ప్రభుత్వ అధికారులని శోషనేయంగా తెలిసింది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ఈ యొక్క హాస్పటల్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రారంభించాలని తెలుగు దేశం పార్టీ పక్షాన కోరుతున్నాము. ఈ యొక్క హాస్పటల్లో మందులు డాక్టర్లను స్టాపును పెంచి కార్మికులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ పక్షాన కోరారు. ఈ కార్యక్రమం లో నిమ్మకాయలు ఏడుకొండలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి టి ఎన్ టి యుసి పార్లమెంట్ అధ్యక్షుడు పెదపల్లి రాజనర్సు రామగుండం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండి శ్రీనివాస్ రామగుండం తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ సుందిళ్ల స్వామి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్స్ లీగ్ పథకాలు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్స్ లీగ్ పథకాలు సాధించిన విద్యార్థులను డి వై ఎస్ ఓ వెంకట నరసయ్య మరియు ఎంఈఓ సిద్దిపేట అర్బన్ రాజ్ ప్రభాకర్ రెడ్డి అభినందించడం జరిగింది. సిద్దిపేట జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ చెందిన చిన్నారులు ఇటీవల 26 27 జూలై శని ఆదివారం రోజులు లాల్ బహదూర్ బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్రంలో మూలల నుంచి దాదాపుగా 400 మంది అమ్మాయిలు పాల్గొన్నారు. అని సిద్దిపేట జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ భాగ్యరాజ్ తెలిపారు ఈ పోటీలలో సిద్దిపేటకు చెందిన పాయింట్ ఫైట్ విభాగంలో లహరి, సాయి శ్రీవల్లి రెడ్డి, శ్రీనిక మొదటి స్థానం కైవసం చేసుకుని బంగారు పతకం సాధించారు. సీతామాన్వీ మూడో స్థానం నుంచి రజిత పథకం సాధించింది. మ్యూజికల్ ఫార్మ్ ఆర్ట్ స్టైల్ విభాగంలో శ్రీనిక సిల్వర్ మెడల్ సాధించారు. మంగళవారం రోజున జడ్పిహెచ్ఎస్ ఇంద్రనగర్ స్కూల్ నందు ఎంఈఓ సిద్దిపేట అర్బన్ రాజ్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా 9వ తరగతి సీతామాన్వీ నీ సర్టిఫికెట్ మెడల్ బహుకరించి అభినందించడం జరిగింది మరియు సిద్దిపేట జిల్లా యువజన శాఖ ఆఫీసు నందు వై ఎస్ ఓ వెంకట నరసయ్య గెలుపొందిన చిన్నారులకు సర్టిఫికెట్స్ మెడల్స్ బకరించడం జరిగింది. ఈ కిక్ బాక్సింగ్ శిక్షణ నేర్చుకోవడం వలన ఇమ్యూనిటీ పవర్, బాడీ ఫ్లెక్సిబుల్, వేట్లాస్ తో పాటు శారీరకగాను, మానసిక గాను ఎంతోగానో దోహదపడుతుంది మరియు ఈ కరాటే శిక్షణ వారికి ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆరోగ్యం, బరువు నియంత్రణ మారుతున్న సమాజానికి అనుగుణంగా, నానాటికి పెరుగుతున్న ఆకతాయిల అకృత్యాలను ఎదుర్కోవడానికి అమ్మాయిల స్వీయరక్షణకు, ఆత్మరక్షణకు కరాటే యుద్ధ కళ ఎంతో ఉపయోగపడుతాయి కాబట్టి ఆడ పిల్లలందరు ఈ ఆత్మరక్షణ కరాటే యుద్ధ విద్యలు తప్పనిసరిగా నేర్చుకోవాలి అన్ని ఎంఈఓ రాజ్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పిల్లలు మొబైల్స్ కు దూరంగా ఉండాలి అని స్పోర్ట్స్ ద్వార భవిష్యత్తులో పభుత్వ ఉద్యోగాలు స్పోర్ట్స్ సర్టిఫికెట్స్ ఉపయోగ పడుతుంది. కాబట్టి అందరూ క్రమంతప్పకుండా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి తేవాలని డి వై ఎస్ ఓ వెంకట నరసయ్య తెలిపారు. ఈ ఈ విజయం కారకులైన కోచ్ భాగ్యరాజు నీ డి వై ఎస్ ఓ శాలువాతో ఘనంగా సత్కరించారు.

## బొగ్గు గనుల పరిరక్షణ,కార్మికుల హక్కుల సంరక్షణ కోసం దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధం



**చట్టం రామగుండం :** ఉదయం 9గంటలకు రామగుండం ఏరియా.I ఏరియా వర్క్ షాప్ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ద్వారా సమావేశం యాదగిరి సత్తయ్య అధ్యక్షులు,యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా బొగ్గు గనుల పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం అవిశ్రాంతంగా పోరాడేది బిఎంఎస్ మాత్రమే అని రాజకీయాలకు అతీతంగా పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి బిఎంఎస్ పనిచేస్తుందని తెలిపినారు. 20242025 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన టర్నోవర్, వచ్చిన వాస్తవ లాభాలలో 40% వాటాను జాప్యం లేకుండా ప్రకటించి త్వరగా చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు.కోల్ ఇండియా మాదిరిగా అలవెన్సులపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని డిమాండ్ చేసినారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చినారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపీఫ్)లో జరిగిన కుంభకోణాలపై న్యాయపోరాటం చేస్తున్న బిఎంఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని, దీర్ఘకాలికంగా పరిశ్రమలను పరిరక్షించుటకు బిఎంఎస్ కృషి చేస్తుందని తెలిపినారు. కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర కార్యదర్శి మాదాసి రవీందర్, తుమ్మ గట్టయ్య పిట్ కార్యదర్శి, పుప్పాల నాగేంద్రప్రసాద్, దొంతుల కుమారస్వామి, నూతి శ్రీమన్నారాయణ, ఎల్లావుల కోటయ్య, సల్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం



**చట్టం రామగుండం :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో. డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలు అభినందనీయమని. గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ అన్నారు. గోదావరిఖని చంద్రబాబు కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు, గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని. హాలీవుడ్ షూస్ నిర్వాహకులు షేక్ జాన్ మహమ్మద్, తాజ్ సహకారంతో .వెలుగు సామాజిక స్వచ్ఛ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ హాజరై షూ పంపించేశారు. అనంతరం వారు మాట్లాడారు... హాలీవుడ్ షూ యాజమాన్యం సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో షూలు సాక్స్ లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు.

## గోమారం పీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్...ఉత్తర్వులు జారీ



**చట్టం శివ్వంపేట :** పనులు చేయకున్నా గాని ఇంటి వద్ద ఉన్న కూలీల పేరిట డబ్బులు డ్రా చేసుకున్నారనే ఆరోపణలతో గోమారం ఉపాధి హామీ పీల్డ్ అసిస్టెంట్ దొంతి లక్ష్మణ్ ను సస్పెండ్ చేస్తున్నట్లు డీఆర్డీఓ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ మంగళవారం తెలిపారు. గోమారం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా 2024,25 సంవత్సరానికి గాను పీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ గౌడ్ హార్టికల్చర్ ద్వారా మొక్కలు నాటిన పనులలో పనులు చేయని కూలీలపై, తనకు అనుకూలంగా ఉన్న పేర్ల మీద డబ్బులు డ్రా చేసుకుని అవకతవకలకు పాల్పడినట్లు ఏప్రిల్ నెలలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ బృందానికి, మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ ప్రజా వేదికలో గోమారం గ్రామస్థులు లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో పీల్డ్ అసిస్టెంట్ పై ఆరోపణలు, అవకతవకలపై అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి నివేదిక అందజేశారు. అధికారుల నివేదిక ప్రకారం పీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ అవకతవకలకు పాల్పడినట్లు రుజువు కావడంతో సస్పెండ్ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

## డ్రైనేజీ కూల్చివేతపై విచారణ



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీం పట్నం మండలంలోని గోధురు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ తాటికొండ రవి అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా డ్రైనేజీ కూల్చి వేశాడు. దీనిపై అదే గ్రామానికి చెందిన సంజీవ్ ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ కు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు ఎంపీ ఓ రామకృష్ణ మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టాడు. తాటికొండ రవి తన నూతన గృహ నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన డ్రైనేజీని ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేసినట్లు తేలడంతో, యధా విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. ఎంపీఓ రామకృష్ణ, వెంట గోదూరు గ్రామ కార్యదర్శి మహమ్మద్, అర్షద్, కారోబార్ దాసరి దేవేందర్ తదితరులు ఉన్నారు.

## భైంసా లో ఘనంగా నాగపంచమి వేడుకలు



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణ సమీపాన భోకర్ ప్రధాన రహదారిపై మాదిరి గ్రామ సమీపాన ఉన్న నాగదేవత దేవాలయం వద్ద మంగళవారం నాగ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. ప్రతి సంవత్సరం ఇక్కడ నాగ పంచమి రోజున మంగళవారం మహిళలు నోములతో కూడిన పువ్వులు నూతన వస్త్రాలు పాలు తోపాటు అనేక వస్తువులు తెచ్చి నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. దీనితో ముందస్తు ఒకరోజు ముందు ఆలయ కమిటీ వారు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా పూజలు చేపట్టేందుకు ప్రత్యేక భారీ కేట్లను ఏర్పాటు చేశారు. అనంతరం భైంసా పట్టణంతోనే కాకుండా వివిధ మండలాల నుండి మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు పరిసర ప్రాంతాల వారు భారీ సంఖ్యలో పాల్గొని నాగదేవత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు.

## శివారెడ్డి పెట్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలో స్పాట్ అడ్మిషన్స్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్అనంతగిరి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ లో తక్షణ ప్రవేశాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ డి.రమాదేవి తెలిపారు. ఖాళీగా ఉన్న బైపిసి, ఎంపిసి గ్రూపుల్లో ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ నెల 31వ తేదీన ఉదయం 9:00 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు(కులం, ఆదాయం, పదవ తరగతి మెమో :1st సారి పాసైన మెమో) 3 పాస్ పోర్టుసైజ్ ఫోటోలు,3 సెట్ల జీరాక్స్ కాపీలు తీసుకొని హాజరుకావాలని తెలిపారు. అభ్యర్థుల నుండి అప్లికేషన్లు మధ్యాహ్నం 1:00 గంటల వరకే తీసుకోబడును. అదేరోజు సాయంత్రం. 4:00 గంటలకు అర్హుల జాబితాను ప్రదర్శిస్తామని తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



**చట్టం న్యూస్ బీర్కూర్ :** నాగుల చవితి సందర్భంగా కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 30 లీటర్ల ఆవుపాల పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ భవనంలో డాక్టర్ సతీష్ 18 మంది కంటి పేషెంట్లను కంటి పరీక్షలు నిర్వహించి ఇందులో ఇద్దరు పేషెంట్లను బోధన్ లయన్స్ క్లబ్ హాస్పిటల్ కి సర్జరీ నిమిత్తం రిఫర్ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవీందర్ జెట్టి, ట్రెజరర్ మేకల గాలయ్య, కార్తీక్ పటేల్, రషీద్ భాయ్, కిషోర్, కందకుర్తి సంతోష్ సెట్, దత్తు, బాబు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి విశేష పూజలు



**చట్టం... శివ్వంపేట :** అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం భక్తులు విశేషపూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు కమలేష్ పండిత్ చేతులమీదుగా బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు రుద్రయామల బగలా అష్టోత్తర శత నామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి ప్రీతిపాత్రమైన పసుపుతో అర్చన (హరిద్రార్చన) నిర్వహించడమే కాకుండా అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధపలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు హాజరైన భక్తులకు ప్రధాన అర్చకులు కమలేష్ పండిత్ అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



**చట్టం, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** వర్షాలు పడుతున్న నేపథ్యంలో పట్టణ వ్యాప్తంగా అపరిశుభ్రత ఉన్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అధికారులు వెంటనే స్పందించి పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఐఎం 14 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రత్యేక అధికారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ అశోక్ నగర్ కొత్త కాలనీలో కాలువ తీరిక సుమారు ఆరు నెలలు అవుతుందని కాలనీ మొత్తం ఎక్కడపడితే అక్కడ పిచ్చి మొక్కలు అరణ్యాన్ని తలపించే విధంగా పెరిగిపోయాయని అన్నారు. కాలనీవ్యాప్తంగా ఇంటికో మనిషి జ్వరంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్త కాలనీలో వెంటనే పంచాయతీ అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టాలని లేనిపక్షంలో జ్వర పీడితులు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాశుద్ధ్య సమస్యలపై ఎన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారి ఉన్న నేపథ్యంలో వెంటనే కొత్త కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించామని సుమారు 600 కుటుంబాలు ఈ సర్వేలో పాల్గొనగా ప్రతి ఒక్కరు కూడా పారిశుద్ధ్య పనుల పైనే ఆవేదన వ్యక్తం చేశారని దీన్ని అధికారులు గుర్తించి వెంటనే కొత్త కాలనీలో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ లంబురవణ అరవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ జిల్లాలో కన్నుల పండుగ నాగపంచమి వేడుకలు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా దస్తురాబాద్ కడెం ఖానాపూర్ మామడ లక్ష్మణ చందా నిర్మల్ సారంగాపూర్ దిల్వార్పూర్ లోకేశ్వరం నర్సాపూర్ కుంటల కుబీర్ తానూర్ బాసర ముధోల్ భైంసా మండలాలతో పాటు ఆయా గ్రామాలలో మంగళవారం నాగ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పుట్టల వద్ద నాగదేవత ఆలయంలో నాగ దేవత విగ్రహాలకు పాలతో అభిషేకం చేసి పూలతో ప్రత్యేక అలంకరణ చేపట్టారు. అనంతరం ప్రత్యేక నోములను సమర్పించి భక్తిశ్రద్ధలతో వనితలు మహిళలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కన్నుల పండుగగా నాగపంచమి వేడుకలను జరుపుకున్నారు దీనితో గ్రామంలో గత కొన్ని దశాబ్దాల నుండి సనాతన ధర్మం ప్రకారం కులమత భేదం లేకుండా నాకు పంచమి వచ్చిందంటే ముఖ్యంగా ప్రతి ఒక్కరి ఇంట్లో ఆడపడుచులను తెచ్చుకొని వారికి కనుములు తోపాటు కొందరు నూతన వస్త్రాలను పెడతారు అనంతరం ఇంటి ఆడపడుచులు కొందరు కుటుంబ సభ్యులకు కండ్లు కడిగి మహా మంగళ హారతిని ఇచ్చి నుదుటన జీలకాన్ని దిద్దుతారు అనంతరం మా ఇంట ఎల్లప్పుడూ మహాలక్ష్మి ఉండాలని ఆశీర్వచనం తీసుకుంటారు దీనితో మరికొందరు పేలాలతో పాటు పుట్నాలు తీసుకెళ్లి ఆడపడుచులకు అందిస్తారు. సాంప్రదాయ పద్ధతిలో నాగుల పంచమి వేడుకను అందరు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.

## ఉమ్మడి జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేయాలి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** ఉమ్మడి జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేయాలని డాక్టరేట్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రి సీతక్కను కోరారు.ఈ మేరకు మంగళవారం దోమకొండకు వచ్చిన మంత్రికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డా.సంతోష్ గౌడ్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలిపోతుందన్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ విశ్వ విద్యాలయంలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రకటించారన్నారు. ఇదే విషయమై ప్రభుత్వ పెద్దల ఆదేశానుసారం ఉన్నత విద్యా మండలి కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేసినప్పటికీ తాత్సరమవుతోందన్నారు. కేబినెట్ సమావేశం సోమవారం జరుగగా జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేస్తారని జిల్లా ప్రజలు, విద్యార్థులు ఆశగా ఎదురుచూశామని అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ పోయారు. ఇప్పటికైనా కళాశాల కోసం అడుగుగు ముందుకు పడితే సంతోషిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ డాక్టరేట్స్ అసోసియేషన్ సభ్యులు సరిత, రాహుల్, రమాదేవి, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ శాఖ అసైన్డ్ భూములను రక్షించండి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు దేవాలయ భూములు అసైన్డ్ భూములను కబ్జాల నుండి రక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఎం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు మంగళవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల ప్రభుత్వ భూములు దేవాలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని రియల్ ఎస్టేట్ వారు కబ్జాలు చేస్తూ వెంచర్ల ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. బిక్నూర్ సిద్ధ రామేశ్వర టెంపుల్ సంబంధించిన వెయ్యి ఎకరాల భూమి, మాచారెడ్డి చౌరస్తా వెంకటేశ్వర టెంపుల్ భూములు ,నగర రామయ్య భూములతో పాటు జంగంపల్లి గ్రామంలో 1200 ఎకరాల అసైన్డ్ భూమి, దోమకొండ మండల కేంద్రంలోని దేవాదాయ శాఖ పరిధిలోని పలు ఆలయాల భూములు కబ్జాకు గురైన విషయం ప్రజలకు, నాయకులకు, అధికారులకు విధితమే దీనిని వెంటనే చర్యలు తీసుకొని రక్షించాలని మంత్రిని కోరారు.

## దివ్యాంగులకు నెలవారీ రూ.6000 పెన్షన్ వెంటనే అమలు చేయాలి




**చట్టం, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో యువతరం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యువతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు అజ్మీర నరేష్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు దివ్యాంగులకు నెలవారీ రూ.6000 పెన్షన్ ఇవ్వాలని, 2016 వికలాంగుల చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని హామీలు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు వాటిని అమలు చేయలేదని విమర్శించారు. దాదాపు 20 నెలల పాలనలో హామీలు నిలబెట్టుకోలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి మచ్చుతునకగా నిలుస్తుందని అన్నారు. పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న దివ్యాంగుల ఉసురు ప్రభుత్వాన్ని కలవరపెడుతుందని మండిపడ్డారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన ప్రభుత్వం, దివ్యాంగుల్ని విస్మరించడం దుర్మార్గమని ఆరోపించారు. అన్ని సామాజిక వర్గాలకూ యువతరం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతరం పార్టీ ఆంధ్రా రాష్ట్ర నాయకుడు గూగులోత్ బాబు, మండల అధ్యక్షులు బలగం సురేష్, రమేష్ కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మందిరం చైర్మన్ గా భీమర్తి సురేందర్ ఎన్నిక

**చట్టం నిజామాబాద్ :** నిజామాబాద్ పట్టణ నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు పెంట దత్తాద్రి మరియు కార్యవర్గం ఆధ్వర్యంలో మార్కండేయ మందిరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మార్కండేయ మందిరం చైర్మన్గా భీమర్తి సురేందర్ ఎంపికయ్యారు. డైరెక్టర్లుగా అన్నం దామోదర్, రాపల్లి ఉత్తంకుమార్, నందాల శంకర్, బేతు గంగాధర్, బల్ల అంబదాస్, అడ్డగట్ల దుర్గాప్రసాద్, రుద్ర గణపతి, చోటి భోజదాస్, కైరం కొండ బాల్ రాజ్, ఇరుమళ్ళ శివలింగం, అంకం రాజేశ్వర్ రఘు ఇంజనీర్, చిలువేరి శంకర్, మేక శ్రీనివాస్, దంపేట దేవరాజం, గాండ్ల నాగభూషణం, ఆడెపు లింబాద్రి, అందే నరేందర్, సాప మోహన్, తిరుపతి, సామల అశోక్, ఇప్పకాయల ప్రసాద్, ఉడుత రమేష్, పిప్పెర ప్రభాకర్, ఎర్రగుంట అశోక్, పిల్లమరి సతీష్ కుమార్, చౌకి వరప్రసాద్, బి గంగా ప్రసాద్, దాసరి వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఏర్పడిన ఈ కమిటీ మార్కండేయ మందిరం అభివృద్ధికి, పద్మశాలి సమాజ సంక్షేమానికి కృషి చేస్తుందని సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెదక్ జిల్లాలో ఆర్టీఐ చట్టం అమలులో కలెక్టర్ చొరవ ప్రశంసనీయం



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ ప్రశంసనీయమని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సులో కమిషనర్ పాల్గొని ఆర్టీఐ చట్టానికి సంబంధించిన నిబంధనలపై అధికారులకు క్షుణ్ణంగా వివరించారు. ప్రజలకు పారదర్శకత, జవాబుదారీతనం కలిగిన పరిపాలన అందించేందుకు పౌర సమాచార అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతిని నిరోధించడానికి మాధ్యమంగా నిలుస్తుందని వివరించారు. సెక్షన్లు, సబ్ సెక్షన్లపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్రంలోని 29 శాఖలలో 15 శాఖలపై ఆర్టీఐ దరఖాస్తులు లేకపోవడం హర్షణీయమని తెలిపారు. గత పదేళ్లలో కమిషన్ సక్రమంగా పనిచేయకపోవడంతో 18 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రజలు దాఖలు చేసిన దరఖాస్తులకు 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి కార్యాలయంలో సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సహేతుక కారణాలు లేకుండా దరఖాస్తులను తిరస్కరించకూడదని స్పష్టం చేశారు. ఆగస్టు నెలలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రెండు నెలల్లో 30 శాఖల కేసులను పరిష్కరించి జీరో కేసుల దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. 11 జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి పౌర సమాచార అధికారులకు చట్టంపై స్పష్టత ఇవ్వడమైందని వివరించారు. వచ్చే మార్చి నాటికి 22 జిల్లాల్లో 17 శాఖల కేసులన్నీ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో పౌర అధికారులకు పలు మార్గదర్శకాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారాన్ని దరఖాస్తు చేసుకునే హక్కు ఉన్నందున నిబంధనలకు లోబడి సమాచారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇతర కమిషనర్లు, అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలుకలు కొరికిన ఘటనపై హుజూరాబాద్ పాఠశాలలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరిశీలన



**చట్టం హుజూరాబాద్:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని ఎం.జె.పి. సైదాపూర్ పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యక్షంగా పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులను individually అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలనలో గురుకుల పాఠశాలలు ఎలా ఉండేవో, ఇప్పుడెలా మారిపోయాయో నిపుణుల చర్చకు తీసుకురావాలన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు 100కు పైగా పిల్లలు గురుకులాల్లో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఈ ఘటన జరిగినదని స్పష్టం చేస్తూ ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. "మీ పిల్లలను ఎలుకలు కరిస్తే ఇలాగే నిర్లక్ష్యం చూపుతారా?" అంటూ మండిపడ్డారు. విద్యార్థులు భయపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఒక్కో విద్యార్థిపై రూ.1,25,000 ఖర్చు చేస్తూ వారి భవిష్యత్తును నిర్మించారని గుర్తు చేశారు. విద్యార్థులను తమ సొంత పిల్లలుగా చూసుకొని విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్ని సౌకర్యాలు ఉంటే, ఎలుకలు పిల్లలను ఎలా కరిస్తాయో స్పష్టంగా చెప్పాలని కోరారు. విద్యాశాఖ మంత్రి పదవి సీఎం వద్ద ఉండటమే విద్యార్థుల జీవితాలతో చెలగాటం అవడానికి కారణమన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన వారికి లక్షల రూపాయలు భోజనానికి కేటాయించిన ప్రభుత్వం, విద్యార్థుల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చూపుతోందని ప్రశ్నించారు. ఈ ఘటనలో బాధ్యత తీసుకోకుండా వ్యవహరించిన ప్రిన్సిపల్ రాణిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గధులను ప్రారంభించిన మాజీ క్రికేటర్ కపిల్ దేవ్



**చట్టం శంషాబాద్ :** నిరుపేదలు చదువుకునే పాఠశాలలను అభివృద్ధి పరచడం ఎంతో గొప్ప విషయం అని మాజీ భారత క్రికెటర్ కపిల్ దేవ్ కొనియాడారు. శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యర్థం మైహోమ్ సిమెంట్ అధినేత రమేశ్వరరావు, సంస్థ వైస్ ఛైర్మెన్ జగపతి రావు సౌజన్యంతో 14అదనపు తరగతి గదులు నిర్మించిన యాజమాన్యం తిరిగి మరో 12నూతనంగా అదనపు తరగతి గధులను నిర్మించారు. ఈపాఠశాల అదనపు తరగతి గధుల ప్రారంభిత్సవం చేశారు. ఈకార్యక్రమానికి మాజీ క్రికేటర్ అప్పటి భారత వరల్డ్ కప్ విజేత కల్నల్ కపిల్ దేవ్ ముఖ్యఅతిధిగా విచ్చేశారు. అనంతరం అయన చేతులమీదుగా పాఠశాల అదనపు తరగతి గధుల ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో నిలబట్టేందుకు కృషి చేస్తున్న మై హోమ్ సంస్థ అధినేతలు రామేశ్వరరావు, జగపతిరావు,లను కపిల్ దేవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా ముచ్చింతల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పక్కన ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం గతంలో 14 నూతన గదులు నిర్మించి వాటికీ తోడుగా మరో 12 గదులను మొత్తం 26 గదులను నిర్మించి విద్యార్థులకు అందజేసిన మై హోమ్ సంస్థ యాజమాన్యం,మై హోం సంస్థ వైస్ ఛైర్మన్ జగపతి రావు కృషి కొనియాడదగిందని అన్నారు. ఇలాంటి సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్న మై హోమ్ సంస్థ దేశానికే ఆదర్శమని అన్నారు. విద్యార్థుల మెరుగైన విద్యాభోదన అందించాలన్న కోరిక మేరకు కపిల్ దేవ్ ఏర్పాటు చేసిన కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్లో కావలసిన ఫర్నిచర్,10 మంది విద్యా బోధించే టీచర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కపిల్ దేవ్ ప్రకటించారు.ఈసందర్భంగా ముచ్చింతల పాఠశాలలో చదువుకునే విద్యార్థులలో ఇద్దరిని కపిల్ దేవ్ దత్తత తీసుకొంటున్నట్లు ప్రకటించారు. దత్తత తీసుకున్న విద్యార్థులు రాబోయే రోజుల్లో గొప్ప క్రికెటర్ గా తీర్చిదిద్దేవరకు వారికి కావాల్సిన అన్ని సహకారాలు అందించేందుకు ముందు ఉంటానని పేర్కొన్నారు. అనంతరం ఐపీఎస్ అధికారి ఆర్టీసీ చైర్మన్ విసి సజ్జనర్ విద్యార్థుల గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గ్రామానికి రెండు ఆర్ టిసి బస్సులు నడిపేందుకు అంగీకరించారు. కృషి ఫౌండేషన్ అధ్యక్షుడు కపిల్ దేవ్, మై హోమ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ జగపతిరావు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, జిహెచ్ఎం ఉమామహేశ్వరి, ఖుషి ఫౌండేషన్ అధ్యక్షులు హరీష్,గీత, మాజీ సర్పంచులు సుజాత చంద్రయ్య, పెంటయ్య, మాజీ ఉపసర్పంచ్ రాజు, జొన్నాడ రాఘవేందర్, కారుకొండ ప్రదీప్, తదితరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పులుల దినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీలు




**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లింగంపేట్ లో యల్లారెడ్డి అటవీ శాఖ రేంజ్ పరిదిలోని ఎర్రపహాడ్ సెక్షన్ మరియూ మెంగారం సెక్షన్ సిబ్బంది స్థానిక మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ శిక్షణ అధికారులు భాస్కర్, వినోద్ మాట్లాడుతూ అటై ప్రాంతంలో ఉన్నటువంటి జీవించే వన్యప్రాన్ల పట్ల అవగాహన కల్పించారు. ఆటో ప్రాంతంలో ఎన్ని వన్యప్రాన్లు ఉంటాయో ఏ ఏ రకాల అవన్నీ పనులు ఉంటాయో వాటి గురించి వారికి వివరించారు వన్య ప్రాణులను కాపాడే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇట్టి కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు, అటవీ సెక్షన్ అధికారులు వినోద్, భాస్కర్, బీట్ అధికారులు చంద్ర శేఖర్, లింగయ్య, కళ్యాణి, శ్రీజ, పర్వీన్ లెక్చరర్లు గోపి ప్రవీణ్ రవీందర్ మజార్ ఫాతిమా పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ కు సీటు సాధించిన ఓని విద్యార్థిని



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని ఓని గ్రామానికి చెందిన పసుపోల్ల అనిత విద్యార్థిని మహబూబ్నగర్ ట్రిబుల్ ఐటీ కి సీటు సాధించింది. ఓని గ్రామనికి చెందిన రమాబాయి పోతన్న దంపతులకు చెందిన ఓ కుమారుడు కుమార్తె ఉండగా కుమార్తె ఇటీవల మెట్రిక్ పరీక్షలు ఉత్తమ మార్కులు సాధించి పలువురు మన్ననాలు పొందారు. మొదటి తరగతి నుండి ఓని గ్రామంలో చదివి పదవ తరగతి వరకు కౌట ఉన్నత పాఠశాలలో చదవగా 2025 వ సంవత్సరంలో 400 45 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచి బాసర ట్రిబుల్ ఐటీ లో ఇటీవల జాబితా విడుదల చేయగా చివరి జాబితాలో భాగంగా అనితకు మహబూబ్నగర్ ట్రిబుల్ ఐటీ కు సీటు సాధించినట్లు కళాశాల వర్గీయులు తెలపగా తోటి విద్యార్థిని విద్యార్థులు తో పాటు ఉపాధ్యాయ బృందం స్నేహితులు బంధువులు కళాశాల సిబ్బంది గ్రామస్తులు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పలువురు అనితకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నిజామాబాద్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ భరోసా



**చట్టం నిజామాబాద్ :** నిజామాబాద్ నగర జర్నలిస్టులకు నగరంలో అందుబాటులో ఉన్న రెండు ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని గంగాస్థాన్‌లో ఉన్న ప్రభుత్వ భూమి రూరల్ నియోజకవర్గంలో ఉన్నందున, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో మాట్లాడి జర్నలిస్టులకు కేటాయిస్తామని సీతక్క, షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. నగరంలో ప్రత్యామ్నాయంగా ఎక్కడా ప్రభుత్వ భూమి అందుబాటులో లేని కారణంగా గంగాస్థాన్‌లోని ప్రభుత్వ భూమిని జర్నలిస్టులకు ఇచ్చేందుకు ప్రక్రియ ప్రారంభించాలని వారు కలెక్టర్‌కు సూచించారు. అలాగే, ఉర్దూ జర్నలిస్టుల కోసం అర్సపల్లి శివారులోని నిజాంసాగర్ డిఫంక్ట్ సబ్ కెనాల్ భూమిని కేటాయించాలని వారు కలెక్టర్‌ను ఆదేశించారు. గతంలో ఈ డిఫంక్ట్ సబ్ కెనాల్ భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన విషయాన్ని షబ్బీర్ అలీ గుర్తు చేశారు. మిగిలిన స్థలాన్ని ఉర్దూ జర్నలిస్టులకు ఇచ్చేందుకు వీలుగా ప్రక్రియ మొదలు పెట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి సీతక్క, షబ్బీర్ అలీ స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు జమాల్‌పూర్ గణేష్, పాకాల నర్సింలు, పంచరెడ్డి శ్రీకాంత్, వాగ్మరే సుభాష్, ప్రమోద్ గౌడ్, కత్తుల రాజేష్, ఇంజమూరి మధు, మండే మోహన్, భూపతి, పప్పు ఖాన్, గౌస్, నాయీమ్ ఖమర్, ఆనంద్ పాల్, మాజిద్, అసద్, అఫ్జల్, ఖలీద్ తదితరులు సీతక్క, షబ్బీర్ అలీకి వినతి పత్రం అందజేశారు.

## జిల్లా సమస్యలపై మంత్రి సీతక్కతో చర్చించిన రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్



**చట్టం నిజామాబాద్:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తొలిసారిగా నిజామాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ మంత్రి సీతక్కతో ప్రత్యేకంగా సమావేశమై జిల్లాలోని సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. రైతు సమస్యలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలతో పాటు, జిల్లాలో చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనుల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు గంగాధర్ తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క హామీ ఇచ్చినట్లు సమాచారం.

## గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**చట్టం రామగుండం :** గడువు లోగా రామగుండం నియోజకవర్గం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... నగర కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ సంప్ నిర్మాణ పనులు పూర్తి చేసి శుక్రవారం నాటికి త్రాగునీటి సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులను ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో జరిగే రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పనుల నేపథ్యంలో అవసరమైన త్రాగు నీటి పైప్ లైన్ షిఫ్టింగ్ పనులు వీలైన ప్రాంతంలో ప్రారంభించాలని అన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులు పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా పనులను ఒకసారి పరిశీలించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎంపిక చేసిన స్థలాలలో పనులు ప్రారంభం కావాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, ఈ ఈ ఇంట్రా శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర అన్నదాన సత్రంలో నిజామాబాద్ నగర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**చట్టం నిజామాబాద్:** బాసర అన్నదాన సత్ర భవనంలో ఈ రోజు జరిగిన ధర్మకర్తల సమావేశంలో, నిజామాబాద్ నగర పద్మశాలి సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఘన సన్మానం జరిగింది. బాసర అన్నదాన సత్రం అధ్యక్షుడు రాపోలు సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నూతన అధ్యక్షులు పెంట దత్తాద్రి, ప్రధాన కార్యదర్శి చౌటి భూమేశ్వర్, కోశాధికారి మోర సాయిలును శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఇదే కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి క్యాతం జగన్మోహన్ ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం పద్మశాలి అన్నదాన సత్రం అధ్యక్షుడు పరకాల సూర్యనారాయణ కూడా హాజరయ్యారు. ఈ సన్మానం నూతన కార్యవర్గానికి సంఘ సేవలో మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తిని ఇస్తుందని పద్మశాలి సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టు కారుపై దాడి వెనుక కుట్ర కోణమా?



**చట్టం మెదక్ ప్రతినిధి :** షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా తార్ వాహనం ఈనెల 14న గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది. అయితే నేటికీ నిందితులను గుర్తించకపోవడం, కేసు దర్యాప్తులో పురోగతి లేకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఫరూఖ్ నగర్ మండల బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు మహమ్మద్ బాబ ఘోరీ అన్నారు. వారు మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక వనరులు ఉన్నప్పటికీ, ఘటనపై ఇప్పటికీ అధికారులు స్పష్టత రాకపోవడం వింతగా మారింది. ఇప్పటివరకు కేసుపై ఎలాంటి అప్డేట్ ఇవ్వకపోవడమే ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని, దాడి వెనుక ఏ కుట్ర కోణం దాగుందో వెలుగులోకి తీసుకురావాలి, దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## గ్రామ గ్రామాన ఘనంగా నాగ పంచమి వేడుకలు



చట్టం నసురుల్లాబాద్ : నాగుల పంచమి సందర్భంగా కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం పరిధిలోని గ్రామ గ్రామాన నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు గ్రామంలోని వివిధ దేవాలయానికి చేరుకొని నాగదేవతకు పూలు పండ్లు నైవేద్యం సమర్పించి పుట్టలో పాలు పోసి ఇంటికి చేరుకొని ఇంట్లో అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు కండ్లు కడిగి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా మండలంలోని బొమ్మన్ దెవ్ పల్లి చౌరస్తాలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి నాగదేవతలకు, పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు ఉదయం నుండి ఆలయానికి భారీ సంఖ్యలో చేరుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

## శభాష్.. సుభాష్...!
## మీ సేవలు అభినందనీయం



**చట్టం, బైంసా :** ఆపద ఉన్న ప్రతి ఒక్కరికి నేను ఉన్నానంటూ నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రానికి చెందిన సుభాష్ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఆకాష్ గడపాలే అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యవసర పరిస్థితుల్లో సుభాష్ తన సొంత వాహనంలో సమయానికి భైంసా ఆసుపత్రికి చేరుకొని మెరుగైన చికిత్స అందజేసి పలువురి చేతమన్ననలు పొందుతున్నారన్నారు. గర్భిణి స్త్రీలకు, కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తున్న సేవలు గురించి అవగాహన కల్పిస్తున్నాడు. సుభాష్ తన సోదరుని భార్యకు పురిటి నొప్పులు రావడంతో సమాజ సేవగానే భావించి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి డెలివరీ చేయించి ఆదర్శంగా నిలిచారు. అనంతరం డాక్టర్ ఆకాష్ గర్భిణి ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మతీన్, హెడ్ నర్సు విజయ లక్ష్మీ తో పాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులున్నారు.

## ఘనంగా శివ్వంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా పెళ్లి రోజు వేడుకలు



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా లోని మండల కేంద్రమైన శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా పెళ్లి రోజు వేడుకలు మంగళవారం నాడు వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి. ప్రజా నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్న స్రవంతి నవీన్ గుప్తాకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడానికి పలువురు ప్రముఖులు, నాయకులు, వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున శివ్వంపేటకు వచ్చి స్రవంతి నవీన్ గుప్తాను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.పిఎన్జి యువసేన సభ్యులు స్రవంతి నవీన్ గుప్తా ఇంటి ఆవరణలో టపాకాయలు కాలుస్తూ జై నవీన్ గుప్తా జై జై నవీన్ గుప్తా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన స్రవంతి నవీన్ గుప్తా అన్ని గ్రామాల ప్రజలకు సుపరిచితుడు కావడంతో అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు తరలివచ్చి స్రవంతి నవీన్ గుప్తా స్వగృహంలో వారిని ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు. తమకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్, నాయకులు వారాల గణేష్, కమలయ్య గారి వెంకటేష్, బిస్కుందు అంజయ్య, బిజిలిపురం సత్తయ్య, ఈసారపు రాజు గౌడ్, వజ్జ నాగేష్, ఇస్ గారి అరుణ్ పటేల్, నవాబు పేట అక్బర్, దావూద్, ఇసుగారి శ్రీనివాస్ పటేల్, దానబోయిన కృష్ణ, రత్నాపూర్ మహేష్, జర్నలిస్టు బాసంపల్లి నర్సింలు.ప్రభు లింగం గౌడ్, ఈ సారపు రాజు గౌడ్ ఇసారపు శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, సోను, మహేష్ యాదవ్, కార్తిక్ యాదవ్, ఇసుగారి వర్ధన్,సరిగారి నారాయణ తదితరులు ఉన్నారు.

## సీఎండీ ఎన్ బలరాం ఐఆర్ఎస్ జన్మదిన సందర్భంగా పండ్ల మొక్కల పంపిణీ



**చట్టం రామగుండం :** సీఎండీ ఎన్ బలరాం ఐఆర్ఎస్ జన్మదిన సందర్భంగా ఆర్జి 1 ఏరియాలో అడ్వైజర్ ఫారెస్ట్ ఎంసి పార్జెయిన్, ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, డీజిఎం ఫారెస్ట్రీ బానోత్ కర్ణ సమక్షంలో సుమారు 200 మంది కార్మికులతో మొక్కలను నాటి పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం చేస్తూ వారి యొక్క పుట్టినరోజును అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, సింగరేణి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని ఎంతో ఆనందంగా సిఎండి బలరాం పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.

## కాలభైరవుని సేవలో హైదరాబాద్ మేయర్



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** రామారెడ్డిఇసన్నపల్లి కాలభైరవ స్వామి ఆలయంలో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మంగళవారం ప్త్యే క పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మేయర్కు అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి తొలిసారిగా విచ్చేసిన మేయర్కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

**కాశీ క్షేత్రం తర్వాత ఇసన్నపల్లిలోనే**

కాశీ క్షేత్రం తర్వాత దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక కాలభైరవ స్వామి ఆలయం ఇదేనని గ్రామస్థులు చెబుతారు. కార్తీక బహులాష్టమి రోజు శ్రీ కాలభైరవ స్వామి జయంతిని ఇక్కడ ఘనంగా జరుపుకుంటారు. ఈ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని వారు వివరించారు.

## బండి సుదర్శన్ కుటుంబాన్ని పరామర్శించిన, బత్తిని శ్రీహరి గౌడ్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన, ఇటీవల హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన పశు వైద్యుడి బండి కిరణ్ గౌడ్ తండ్రి బండి సుదర్శన్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి పరామర్శించిన మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్ కిరణ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చే మృతునికి ఆత్మ శాంతి చేకూర్చాలని బత్తిని శ్రీహరి గౌడ్ అన్నారు. కటంగురి శ్రీ రాం రెడ్డి నడికడ కుమార్, మొట్టు పవన్ కుమార్, గౌడ ఐలుకొమురు, గండు తిరుపతి, గండు రమేష్, సప్పిడి సంపత్, బోయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల తీర్చడానికి ఇంచార్జ్ న... సీఎం అబద్దాల ప్రచారానికి ఇంచార్జ్ మంత్రి నా

- **జిల్లా మంత్రి పై మండిపడ్డ బి ఆర్ ఎస్ నేతలు**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి అయిన వివేక్ వెంకటస్వామి ప్రజల సమస్యలు తీర్చడానికి ఇన్చార్జిగా ఉంటారో.. సీఎం అబద్దాల ప్రచారానికి ఇన్చార్జిగా ఉంటారో తేల్చుకోవాలని బి ఆర్ ఎస్ నాయకులు పాల సాయిరాం, ఎల్లారెడ్డి, సోమిరెడ్డి, శ్రీ హరి యాదవ్ అన్నారు. తన పేరులో వివేకం ఉంది కానీ సిద్దిపేట జిల్లాపై తాను మాట్లాడే మాటల్లో వివేకం లేదని ఆరోపించారు. సిద్దిపేటలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో చప్పట్ల కోసం ప్రజలను బతిలాడుకోవడం సిగ్గుచేటన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, సోమిరెడ్డిలతో కలిసి వారు మాట్లాడారు. రేషన్ కార్డుల విషయంలో ఇన్చార్జి మంత్రి వివేక్ మాట్లాడింది పూర్తిగా అవాస్తవమన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆరు లక్షల 70 వేల రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. కానీ మంత్రి వెంకటస్వామి మాత్రం గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఏమీ ఇవ్వలేదని...తామే రేషన్ కార్డు సృష్టికర్తలు అన్నట్లుగా మాట్లాడడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో ఏ రోజు కూడా రైతులు యూరియా కోసం రోడ్డెక్కింది లేదన్నారు కానీ ఇప్పుడు యూరియా దొరక్క రైతులు అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో ఏమి తెలుసుకోకుండా వివేక్ మాట్లాడుతున్నాడని.... తన నియోజకవర్గానికి వెళ్లే రోడ్డులో ఉన్న సిద్దిపేటలో, కరీంనగర్ లో డబుల్ బెడ్ రూమ్ లు ఉంటాయని ఒకసారి వాటిని చూడాలని హితువు పలికారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా వివేక్ నియమితులయితే జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందనుకున్నాము కానీ జిల్లా గురించి ఇంకా చులకనగా మాట్లాడుతాడు అనుకోలేదన్నారు. గతంలో తన తండ్రి సిద్దిపేటకు ప్రాతినిధ్యం వహించిన విషయం గుర్తు చేస్తూ తన తండ్రి వెంకట స్వామి పేరును మంత్రి వివేక్ పూర్తిగా కరాబ్ చేస్తున్నారని ఆరోపించారు. 95% పూర్తయిన వెయ్యి పడకల ఆసుపత్రికి ఐదు శాతం నిధులు మంజూరు చేయమని మాజీ మంత్రి హరీష్ రావు అడిగితే.... ఇంత చిన్న జిల్లాకు వెయ్యి పడకల ఆసుపత్రి అవసరమా అన్నట్లుగా మాట్లాడినందుకు జిల్లా ప్రజలకు వివేక వెంకటస్వామి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ ఊసు ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నించారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని అడిగితే మంత్రి వివేక్ సమాధానం చెప్పలేదన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా ప్రజల సమస్యలు తీర్చడానికి, జిల్లాను అభివృద్ధి చేయడానికి రావాలి తప్ప అబద్ధాల ప్రచారానికి వస్తే సహించేది లేదని చెప్పారు. ఇకనైనా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తన తీరు మార్చుకొని జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ బాల మల్లు, కౌన్సిలర్ సుందర్, మోహిజ్, రాములు, ఆంజనేయులు, సాయి ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, బాబు పలువురు పాల్గొన్నారు.

## ఆయనకేమన్న దిమాక్ ఉందా ?




**చట్టం సిద్దిపేట ప్రతినిధి** : నేడు ఐదు జిల్లాలకు త్రాగు నీరు అందుతుంది అంటే అది కాళేశ్వరం ఫలితమే.. చేసే పనిలో ఫలితం వచ్చినప్పుడు ఉన్న సంతోషం సంతృప్తి ఎందులో ఉండదు..అయిల్ ఫామ్ సాగు నాకు ఎంతో సంతృప్తి ని ఇచ్చింది..నేడు రైతుకు అందుతున్న ఈ సత్ఫలితాలే సాక్ష్యం...సిద్దిపేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా ఒక నెలలో పూర్తవుతుంది. మల్లన్న సాగర్ వల్ల సిద్దిపేట జిల్లా ప్రజలకు మంచి నీరు అందిస్తున్నాము... ఇవాళ ఒక మంత్రి సిద్దిపేటకు వచ్చిండు మల్లన్న సాగర్ దండగ కట్టినారు అన్నాడు. ఆయనకేమన్న దిమాక్ ఉందా ? మల్లన్నసాగర్ వల్ల హైదరాబాద్ కు, ఐదు జిల్లాలకు, దుబ్బాకకు, గజ్వేల్ లు కు సాగు త్రాగు నీరు వస్తున్నాయ్...మాచాపూర్ గ్రామం లో ఇంత మంచిగా పంటలు పండుతున్నాయి అంటే కాళేశ్వరం వల్లనే మిగితా రైతలందరినీ కూడా ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించండి మాచాపూర్ లో రైతు రాజారెడ్డి అయిల్ ఫామ్ తొలి కొత ప్రారంభం సందర్భంగా కార్యక్రమం లో ఫోన్ లో మాట్లాడిన హరీష్ రావు.. మరి కొంత మంది రైతు లు ముందుకు రావాలని అందుకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్న హరీష్ రావు..ఆయిల్ ఫామ్ మొక్కల ద్వారా రైతులకు ఆదాయం రావడం తమకెంతో సంతోషాన్ని ఇస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ప్రతి రైతు తప్పకుండా ఆయిల్ ఫామ్ మొక్కల పంట వైపు మొగ్గు చూపాలని కోరారు .సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచపూర్ గ్రామంలోని రైతు రాజిరెడ్డి ఆయిల్ పామ్ తోటలో కోత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడారు. తోట మధ్యలో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువగా లాభాలు వచ్చే పంట అని తెలిపారు .ప్రతి రైతు ఆర్థికంగా ఎదగడానికి ఈ పంట ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వడగండ్ల వర్షాలు వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా ఆయిల్ పామ్ మొక్కలు ఉంటున్నట్లు తెలిపారు . రెండు రోజుల్లోనే రైతులకు వారి అకౌంట్లో డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. అంతగిరి రిజర్వాయర్ రంగనాయక రిజర్వాయర్ తో ఈ ప్రాంతమంతా ఆయిల్ ఫామ్ తోటల సాగు కు యోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. గాలిలో తేమశాతం పెరిగినట్లు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో చెక్ డ్యామ్ లు అనేకంగా నిర్మించడంతో తేమశాతం కూడా పెరిగినట్లు తెలిపారు. కాలేశ్వరం ప్రాజెక్టు మిగతా ప్రాజెక్టులు కట్టడంతో ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కొన్ని పార్టీల నాయకులు మల్లన్న సాగరు ఎందుకు కట్టాడని ప్రశ్నించడం ఏమిటని అన్నారు .తెలిసి తెలియక మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఇతర పార్టీల నాయకుల పై మండిపడ్డారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు తోటి ఈ ప్రాంతంలోని చెరువులు చెక్కు డ్యామ్ లు నిండుకుండలా ఉంటున్నట్లు తెలిపారు .కాళేశ్వరం ప్రాజెక్టు ఉండడంతోనే రెండు వరి పంటలు పండుతున్నట్లు తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు దండగ అనడం ఏమిటని మండిపడ్డారు .మల్లన్న సాగర్ ప్రాజెక్టు తోని త్రాగునీరుకు కొదవ లేకుండా ఉన్నట్లు తెలిపారు. ఇతర పార్టీల నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నట్లు మండిపడ్డారు .ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్ కొండం రవీందర్ రెడ్డి అల్లిపూర్ సొసైటీ చైర్మన్ సదానందం గౌడ్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ ముల్కల కనకరాజు పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## పులుల జాడేది?



2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ లో జరిగిన పులుల సంరక్షణ సమావేశంలో జులై 29న ప్రతి ఏటా అంతర్జాతీయ పులుల దినోత్సవం జరపాలని నిర్ణయించారు..పులుల సహజ ఆవాసాలను పరిరక్షించే విధంగా వ్యవస్థను ప్రోత్సహించడం, పులి సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచి వారినుండి సహాయాన్ని అందుకోవడం వంటి లక్ష్యాలతో ఈ దినోత్సవం ఏర్పడింది. మానవులు మరియు పులుల మధ్య సామరస్యపూర్వక సహజీవనం".అనే థీమ్ తో ఈ ఏడాది అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుతున్నారు.



పులిని రాజసానికి చిహ్నంగా భావిస్తారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పులులు మనుగడకోల్పోతున్నాయి.1973లో పులిని జాతీయ జంతువుగా ఎంపిక చేశారు. ప్రపంచంలో ఉన్న పులుల్లో 75శాతం భారత దేశంలోనే ఉన్నాయి.1969లో వన్యప్రాణి బోర్డు సింహాన్ని జాతీయ జంతువుగా ప్రకటించింది. అయితే 1973లో సింహానికి జాతీయ జంతు హోదాను తొలగించి.. పులిని జాతీయ జంతువుగా ప్రకటించారు. పులి ఒకప్పుడు పశ్చిమాన తూర్పు అనటోలియా ప్రాంతం నుండి అమూర్ నదీ పరీవాహక ప్రాంతం వరకు, దక్షిణాన హిమాలయాల పర్వత ప్రాంతాల నుండి సుంద ద్వీపాలలో బాలి వరకూ విస్తృతంగా ఉండేది. 20 వ శతాబ్దం ఆరంభం నుండి, పులి జనాభా కనీసం 93% తగ్గిపోయింది. పశ్చిమ, మధ్య ఆసియాలో, జావా, బాలి ద్వీపాల నుండి, ఆగ్నేయ, దక్షిణ ఆసియా, చైనాల్లోని విశాలమైన ప్రాంతాలలో పులి కనుమరుగై పోయింది. నేటి పులి జనాభా సైబీరియా సమశీతోష్ణ అడవుల నుండి భారత ఉపఖండం, సుమత్రాల్లోని ఉపఉష్ణమండల, ఉష్ణమండల అడవుల మధ్య ప్రదేశాల్లో చెదురుమదురుగా విస్తరించి ఉంది. పులిని, 1986 నుండి ఐయుసిఎన్ రెడ్ జాబితాలో అంతరించిపోతున్న జాబితాలో చేర్చారు.1973 లో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ప్రారంభించిన ప్రాజెక్ట్ టైగర్ అనేక పులుల సంరక్షణా స్థలాలను స్థాపించింది. 1973 లో 1,200 ఉన్న అడవి బెంగాల్ పులుల సంఖ్య 1990 నాటికి 3,500 దాటింది. సంఖ్యను మూడు రెట్లు పెంచిన ఘనత ఈ ప్రాజెక్టుకు దక్కింది, కాని 2007 జనాభా లెక్కల ప్రకారం, ఇది తిరిగి 1400 కు తగ్గింది. పులులు వేటగాళ్ళకు బలవడమే దీనికి కారణం.2022 నాటికి మరలా వీటి సంఖ్య 3160 వరకు చేరింది. భారతదేశంలో పులుల ప్రస్తుత సంఖ్య 3,682 (3,167 నుండి 3,925 మధ్య) అని అంచనా వేయబడింది. జాతీయ పులుల పరిరక్షణ అథారిటీ (ఎన్ టీ సీ ఏ) మరియు భారత ప్రభుత్వం 2023 జూలై 29న విడుదల చేసిన తాజా పులుల అంచనా ప్రకారం ఈ సంఖ్య వెల్లడైంది. 2010 నుండి పులుల సంఖ్య రెట్టింపు అయిందని, ఇది ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం మరియు ప్రపంచ పులుల ఆవాసాలలో 18% మాత్రమే ఉన్నప్పటికీ, పరిశోధకులు ఇప్పుడు భారతదేశంలో 3,600 కంటే ఎక్కువ పులులు ఉన్నాయనితెలిపారు.

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా**
**అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని )**

## రుద్రూర్ లో బీఎస్సీ అగ్రికల్చర్ కాలేజ్ కొరకు స్థలాన్ని పరిశీలించిన పోచారం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం రుద్రూర్ మండల కేంద్రంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆవరణలో బియస్సీ అగ్రికల్చర్ కాలేజీ నిర్మాణానికి స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఫుడ్ సైన్స్ & టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ,పరిశోధన కేంద్రం అధికారి శ్రీమతి సమత పరమేశ్వరి ,రుద్రూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కానిపర్తిలో పొత్తుల భావి విషయంలో గొడవ

**చట్టం, కమలాపూర్:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామంలో గత కొన్ని రోజుల నుండి కానిపర్తి గ్రామస్తులు అయిన వడ్లకొండ శ్రీనివాస్, వడ్లకొండ విజయ అను ఇరు వర్గాల వారు పొత్తుల వ్యవసాయ బావి విషయంలో గొడవ పడుతూ, అదే బావి విషయంలో సోమవారం రోజున ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు తీవ్రంగా దాడి చేసుకున్న విషయంపై కమలాపూర్ పోలీస్ స్టేషన్లో ఒకరికి పై ఒకరు ఫిర్యాదు చేసుకోగా ఇరు వర్గాల వారిపై కేసు నమోదు చేశామని కమలాపూర్ పోలీసులు తెలిపారు.

## ఆహార భద్రత కార్డులనులబ్ధిదారులకు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**చట్టం మెదక్ ప్రతినిధి :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం చిలిపిచెడు మండలం శీలపల్లి రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తాసిల్దార్ సంబంధిత అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైనవారందరికీ రేషన్ కార్డులు ఇచ్చే వరకు ఇది కొనసాగుతుందని తెలిపారు..సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఎవరైనా చనిపోయిన లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివేయించాలని కోరారు. నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రేషన్ కార్డుల వల్ల అన్ని సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని, అంతేగాక సన్నబియ్యం పొందుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని, ప్రభుత్వాలు అందించే పథకాలు లబ్ధి దారులకు చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్‌తో రైతులకు ఆర్థిక బలోపేతం



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. మంగళవారం వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్రేపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పనిచేస్తుందన్నారు. పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతులకు మొక్కలు ఇవ్వడంతో పాటు డ్రిప్ పరికరాలను అందించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని అదేవిధంగా మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.అధిక దిగుబడి వచ్చే విత్తనాలను రైతులకు అందించాలని మంత్రి సూచించారు. జిల్లాలో పెద్ద మొత్తంలో ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసినట్లయితే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసుకుందామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలుపరుస్తున్నామని, త్వరలోనే పంటల బీమా ను కూడా వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర లోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసా ను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు.

## ఎరువులను పి ఓ ఎస్ మెషిన్ ద్వారా మాత్రమే అమ్మాలి



**రామాయంపేట చట్టం ప్రతినిధి:** డీలర్లు తప్పనిసరిగా ఎరువులను పిఓఎస్ మిషన్ ల ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని తప్పనిసరిగా రైతు యొక్క ఆధార్ కార్డు వివరాలను లేదా వారి వేలిముద్రలు తీసుకొని మాత్రమే విక్రయించాలని డీలర్లు ఎప్పటికప్పుడు స్టాకు వివరాలను సరి చేసుకోవాలని ఎరువుల లభ్యతను బోర్డుపైన ప్రదర్శించాలని ఎవరైనా ఎరువుల నియంత్రణ చట్టం 1985 అతిక్రమించినట్టయితే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ తెలిపారు ఈరోజు రామయంపేట మండల పరిధిలో పలు ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు వివరాలను అందజేస్తూ తమ భూ విస్తీర్ణం తెలియజేయాలని దానికి అనుకూలంగా ఎరువులను అందజేయడం జరుగుతుందని తెలిపారు రైతులు తప్పనిసరిగా నియమిత సిఫార్సు మేరకే ఎరువులు వాడాలని మోతాదుకు మించి ఎరువులు వాడడం వల్ల చీడ పిడలు ఎక్కువగా సోకే అవకాశం ఉంది ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించాల్సిందిగా రైతులకు కోరారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com